ప్రజాశక్తి

మంగళవారం 26 సెప్టెంబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

అంగన్‌వాడీలపై నిర్బంధకాండ

◆ విశాఖలో 200 మంది అరెస్టు ◆ అనకాపల్లిలో ఐసిడిఎస్ పీడీ కార్యాలయం ముట్టడి
◆ పట్టణంలో వందలాది మంది భారీ ర్యాలీ ◆ డిమాండ్లు నెరవేర్చే వరకూ పోరాడతామన్న నేతలు

విశాఖలో అంగన్‌వాడీలను అరెస్టు చేస్తున్న పోలీసులు

అంగన్‌వాడీల చలో విజయవాడపై ప్రభుత్వ, పోలీసు నిర్బంధకాండను ఖండిస్తూ విశాఖ, అనకాపల్లి జిల్లా కేంద్రాల్లో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన అంగన్‌వాడీలు సోమవారం భారీ ఆందోళనలకు దిగారు. విశాఖలో 200 మందిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. పోలీసులు ఎంత నిర్బంధం ప్రయోగించినా అనకాపల్లి పట్టణంలో వందలాది మంది అంగన్‌వాడీలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఐసిడిఎస్ పీడీ కార్యాలయాన్ని ముట్టడించి నినాదాలతో హోరెత్తించారు. డిమాండ్లను నెరవేర్చే వరకూ పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు.

విశాఖ కలెక్టరేట్ : సోమవారం ఉదయానికే వందలాది మంది అంగన్‌వాడీలు విశాఖ ఆర్‌టిసి కాంప్లెక్స్‌కు చేరుకున్నారు. లలిత జ్యూయలరీ ఎదుట రోడ్డుపై బైఠాయించి, రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల చలో విజయవాడ కార్యక్రమాన్ని ఎందుకు అడ్డుకున్నారో చెప్పాలని పోలీసులను నిలదీశారు. దీంతో పోలీసులు అక్కడ ఉన్న అంగన్‌వాడీలను, వారికి నాయకత్వం వహిస్తున్న వారిని అరెస్టు చేశారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపేందుకు వచ్చిన వారినీ అరెస్టు చేసి పోలీసు బ్యారెక్స్ వద్దకు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో యూనియన్ గౌరవ అధ్యక్షురాలు పి.మణి, సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, యూనియన్ గౌరవ సలహాదారు కె.బృందావతి, జిల్లా అధ్యక్షురాలు బి.తులసి, కార్యదర్శి ఎల్.దేవి, కోశాధికారి కె.పద్మావతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.శోభారాణి ఉన్నారు. అక్రమ అరెస్టులను సిఐటియు జిల్లా నాయకులు కుమార్, మణి ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు మిగతా 3లో..

అనకాపల్లిలో ఐసిడిఎస్ పీడీ కార్యాలయాన్ని ముట్టడించిన వందలాది మంది అంగన్‌వాడీలు

నేడు అనకాపల్లి జిల్లాకు ఉక్కు రక్షణయాత్ర

ఎన్నో ఉద్యమ స్మృతులు జిల్లా సొంతం
నాడు ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమం

అల్లూరి జిల్లాలో సాగుతున్న బైక్ యాత్ర

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు సిపిఎం చేపట్టిన ఉక్కు రక్షణ బైకు యాత్ర మంగళవారం మధ్యాహ్నం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోకి ప్రవేశించనుంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం నేతృత్వంలో ఈ నెల 20న జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ బైకు యాత్ర విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్‌లోని అరకువేలీ, పాడేరు, చింతపల్లి మీదుగా మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు నర్సీపట్నం చేరుకోనుంది. ఈ యాత్రకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు నర్సీపట్నం ప్రవేశం వద్ద స్వాగతం పలకనున్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రతిఘటించకుండా రాబోయే ఎన్నికల్లో ఎలా లబ్ధిపొందాలోనన్న ఆలోచనలో వైసిపి ప్రభుత్వం, టిడిపి, జనసేన వున్నాయి. ఆ పార్టీల అవకాశవాదాన్ని ఎండగడుతూ, ప్రజలను చైతన్యపరుస్తూ సిపిఎం ఈ బైకు యాత్ర నిర్వహిస్తోంది.

విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు ఉద్యమ వారసత్వంతో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు సిపిఎం విశాల ఉద్యమాన్ని నిర్మించడానికి ఉత్తరాంధ్ర బైక్ యాత్ర చేపట్టింది. ఉక్కు ఉద్యమంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాకు ఎంతో పాత్ర వుంది. విశాఖ ఉక్కు సాధన కోసం జరిగిన ఉద్యమంలో 1966 నవంబర్ 1న ప్రభుత్వ దమనకాండకు నేలకొరిగిన 32 మంది వీరుల్లో విశాఖపట్నానికి చెందినవారు 12 మంది వున్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఉక్కు ఫ్యాక్టరీ సాధనలో భాగంగా 52 మంది కమ్యూనిస్టులు, 15 మంది ఇతర ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేయగా వారిలో సిపిఎంకు చెందిన పాయకరావుపేట ఎమ్మెల్యే మండే పిచ్చయ్య, సిపిఐకి చెందిన అనకాపల్లి ఎమ్మెల్యే కె.గోవిందరావు, కొండకర్ల ఎమ్మెల్యే పివి.రమణ, నేషనల్ డెమోక్రాట్స్ నుంచి మాడుగుల ఎమ్మెల్యే తెన్నేటి విశ్వనాథం వున్నారు. ఉక్కు ఉద్యమంలో విశాఖలోని ఎయు, పాలిటెక్నిక్, ఐటిఐ, ఎవిఎన్ కాలేజీ, ఆంధ్రా మెడికల్ కాలేజీ మిగతా 2లో..

ఎయుకు ఇండియా ఎంప్లాయిబుల్ అవార్డు
▶ వార్త మెయిన్‌లో..

బాలికలు, మహిళలపై హింస అరికట్టాలి : ఐద్వా
▶ వార్త 8లో..

బిజెపి నుంచి దేశాన్ని రక్షించాలి : కెఎ.పాల్
▶ వార్త 8లో..

సిఐటియు నాయకులు సత్యనారాయణ మృతి
▶ వార్త 4లో..

మెరైన్ మ్యూజియం ప్రారంభం

మెరైన్ మ్యూజియాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : బీచ్ రోడ్డులోని ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయంలో ఆధునికీకరించిన మెరైన్ మ్యూజియాన్ని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి పురుషోత్తం రూపాల సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాదాపు 250 రకాల జలచరాల నమూనాలను శాస్త్రీయంగా భద్రపరిచిన మ్యూజియం అని తెలిపారు. మత్స్య సంపదకు సంబంధిత రంగాల్లో పరిశోధనలు చేసేవారికి, సైన్స్ విద్యార్థులకు బోధనాంశంగా దోహదపడేలా మ్యూజియాన్ని తీర్చిదిద్దారని చెప్పారు. అనంతరం కేంద్రమంత్రి మత్స్యపరిశ్రమాభివృద్ధిలో ప్రస్తుత పరిస్థితులను ఆయా రంగాల నిపుణలతో కలిసి చర్చించారు. మత్స్య ఉత్పత్తుల విషయంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ఎదురయ్యే పోటీ, మన దేశ ఉత్పత్తులకు పెరుగుతోన్న వ్యయం గురించి మంత్రికి పలువురు వివరించారు. ఫిషరీ సర్వే ఆఫ్ ఇండియాకు కావాల్సి మౌలిక వసతులు, కొత్త సర్వే నౌకలు, పరిశోధనలకు ప్రభుత్వం నుంచి అందించే తోడ్పాటు గురించి శాస్త్రవేత్తలకు వివరించారు. అనంతరం సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్, నాటికల్, ఇంజినీరింగ్ ట్రైనింగ్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ, శిక్షణ సంస్థలను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహారావు పాల్గొన్నారు.

నేతలు తలోదారి..
ప్రజా సమస్యలు పక్కదారి

చంద్రబాబు అరెస్టు అనంతర విశాఖ రాజకీయం చర్చనీయాంశం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు అయ్యాక విశాఖ రాజకీయాల్లో ప్రధాన పార్టీల తీరు చర్చనీయాంశంగా మారింది. బాబు అరెస్ట్‌ను టిడిపి అక్రమం, అన్యాయం అంటున్న సంగతి తెలిసిందే. అధికార వైసిపి ఎప్పుడో అరెస్ట్ జరగాలని.. ఇప్పటికైనా ఆ పనిచేసిన ఘనత తమ పార్టీ నేత వైఎస్.జగన్‌దని అంటూ గొప్పలకు పోతోంది. మొత్తంగా చూస్తే ఈ రెండు పార్టీలకూ ప్రజల వాస్తవ సమస్యలు పట్టడం లేదు. జిల్లా ప్రజలు ఆశిస్తున్న దీర్ఘకాల సమస్యల పరిష్కారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన మారింది.

ఈ ఏడాది దసరా నుంచి విశాఖ కేంద్రంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన ్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తారంటూ వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి కొద్ది రోజుల క్రితం ప్రకటించారు. జగన్ వచ్చి విశాఖలో కూర్చొంటే ఈ ప్రాంతం అభివృద్ధి జరిగిపోతుందంటూ పార్టీ నాయకులు, నాన్ పొలిటికల్ జెఎసి ప్రతినిధులతో సుబ్బారెడ్డి ప్రభుత్వ అతిథిగృహంలో రెండు రోజుల క్రితం సమీక్ష నిర్వహించారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి విఎంఆర్‌డిఎ వేదికగా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో సమీక్ష జరిపి విశాఖ అభివృద్ధికి సంబంధించిన కీలకమైన నాలుగు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేయాలంటూ హుకుం జారీచేశారు. విశాఖలో ప్రభుత్వ కదలికలపై మాజీ మంత్రి, టిడిపి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందిస్తూ 'ఇది కచ్చితంగా ప్రజల దృష్టిని మరల్చే ప్రక్రియ తప్ప ఇంకోటి కాదు. జగన్ వస్తే ఇక్కడి మిగతా 2లో..

నేడు అనకాపల్లి జిల్లాకు ఉక్కు రక్షణ యాత్ర

(మొదటి పేజీ తరువాయి..) విద్యార్థులు, యువజనులు, ఉద్యోగులు నాడు పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారు. పోలీసు కాల్పులకు నాలుగు రోజుల ముందు 1966 అక్టోబర్ 27న వేలాది మంది విద్యార్థులు, ప్రజలు కలకత్తా నుంచి మద్రాస్ వెళ్లే మెయిల్‌ను గోపాలపట్నం వద్ద నిలిపివేశారు. ప్రయాణికులకు ఇబ్బందిలేకుండా ఆహారం, పిల్లలకు పాలు సరఫరా చేశారు. రైలు ప్రయాణికులు కిందకు దిగి ఉద్యమకారులకు మద్దతు తెలిపారు.

పోర్టు, షిప్‌యార్డు, ప్రస్తుత హెచ్‌పిసిఎల్ (ఆనాటి కాల్టెక్స్) ఉద్యోగులు శత శాతం బంద్‌లో పాల్గొన్నారు. విద్యుత్ ఉద్యోగులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. విమానాశ్రయంలో విమానాలు నడవకుండా విద్యార్థులు అడ్డుకున్నారు. ఉక్కు ఉద్యమానికి మద్దతు తెలుపుతూ 1966 అక్టోబర్ 8న మునగపాక పంచాయతీ పాలకవర్గం రాజీనామా చేసింది. ఇదే తోవలో ఎన్నో పంచాయతీలు ఉక్కు ఉద్యమానికి మద్దతు తెలిపాయి. ఉక్కు ఉద్యమంలో ఆనాడు ఏ పాత్రా, భాగస్వామ్యమూ బిజెపి పూర్వ జనసంఘ్‌కు లేదు. జనసంఘ్ రూపమైన బిజెపి ప్రభుత్వం నేడు ఉక్కు ఫ్యాక్టరీని వీలైనంత తొందరగా అమ్మాలని కుట్రలు చేస్తోంది. వాటిని తిప్పికొట్టి ఉక్కు కర్మాగారాన్ని రక్షించుకోవాలన్న సంకల్పంతో పోరాటాలు జరుగుతున్నాయి. వీటిని మరింత ఉధృతం చేసేందుకు సిపిఎం బైక్ యాత్ర దోహదపడనుంది. మంగళవారం ఆ యాత్ర నర్సీపట్నం, పాయకరావుపేట, నక్కపల్లి ప్రాంతాల్లో సాగనుంది.

మొదటి పేజీ తరువాయి..

నేతలు తలోదారి.. ప్రజా సమస్యలు పక్కదారి

ప్రజలకు ఒరిగిందేమీ లేదు' అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు అరెస్ట్ జరిగిన తర్వాత గంటా నోరు విప్పి మాట్లాడలేదనేది తెలిసిందే. అరెస్ట్ అనంతరం కొద్దిరోజులు వేచి చూసే ధోరణితో వ్యవహరించిన ఆయన ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎక్కడికక్కడ నిరసనలు, ఆందోళనలు చేయడం చూసాక కొంత ధైర్యం తెచ్చుకుని నోరుమెదిపారు.

అరెస్టుపై టిడిపి ఎమ్మెల్యేల ప్రతిస్పందనలు

2019 ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కడా లేని రీతిలో విశాఖ నగరంలో నాలుగు ఎమ్మెల్యే స్థానాలను తెలుగుదేశం దక్కించుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దక్షిణం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ టిడిపి నుంచి వైసిపిలోకి జారుకున్నారు. మిగిలిన ముగ్గురిలో ప్రధానమైన సీనియర్ నాయకుడు గంటా శ్రీనివాసరావు ఉత్తరం నియోజకవర్గానికే కాకుండా మొత్తంగా విశాఖకే మొఖం చాటేశారు. వచ్చే ఎన్నికల్లో ఎక్కడ నుంచి పోటీచేస్తారో ఆయనకే అయోమయంగా ఉంది. అసలు ఇప్పుడున్న పార్టీలో ఉంటారా ? లేదా ? అన్నది కూడా అనుమానమేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు వ్యవహారం 'ఉన్నా.. లేకపోయినా ఒకటే' అన్న రీతిన ఉంది. వివాదాల్లోకి వెళ్లకూడదన్న ఆలోచనతో చంద్రబాబు అరెస్ట్‌ను సైతం సరైన రీతిలో ఖండించలేక, కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉన్నారు. అసెంబ్లీ సమావేశాలకైతే ఈ ముగ్గురూ వెళ్లలేదు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ అంటూ పత్రికల్లో గొంతు చించుకునే వీరు అసెంబ్లీలో సైతం పోరాడలేక చతికిలపడ్డారు. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అక్కడ చంద్రబాబును అరెస్ట్ చేయగానే విశాఖ వదిలి వేరే చోటకు తరలి వెళ్లారు. ఆ పార్టీ శ్రేణులు ఆయన పయనంపై 'అవసరమైనప్పుడు వెలగపూడి దిగుతారు' అన్న పద్ధతిలో స్పందించడం మినహా ఆయన విశాఖకు వచ్చాక సైతం సరైన పోరాటం నిర్వహించిందేమీ లేదు.

వైసిపి వైఫల్యాలపై పోరాటం ఇలాగేనా?

వైసిపి పాలనలో ప్రజాస్వామ్యం కరువైందంటూ టిడిపి నేతలు పదేపదే ప్రకటనలు గుప్పించడం, తమ అధినేత విడుదల కావాలని గుడులు చుట్టూ, గోపురాల చుట్టూ తిరగడం మినహా ప్రజా సమస్యలపై వైసిపి వైఫల్యాలను టిడిపి ఎత్తిచూపడం లేదు. ఓ వైపు స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం సిపిఎం బైక్ యాత్ర చేపట్టింది. 950 రోజులకుపైగా కార్మికులు పోరాడుతున్నారు. ఇంకోవైపు పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఇవేవీ పట్టకుండా టిడిపి కేవలం అధినేత అరెస్టు చుట్టూ రోజుల తరబడి తిరుగుతోంది. ఎన్నికల్లో కేవలం ఈ ఒక్క అజెండాతోనే విజయం సాధిస్తారా ? అంటూ విశాఖ ప్రజానీకంలో తాజాగా చర్చ రేగుతోంది.

'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : మేయర్ గొలగాని హరివెంకట కుమారి జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ మేయర్ కార్యక్రమనికి 13 ఫిర్యాదులు, 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి 96 అర్జీలు వచ్చాయని మేయర్ తెలిపారు. వాటిని పరిశీలించి మూడు రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్‌లో 269 వినతులు

కలెక్టరేట్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమానికి 269 విజ్ఞప్తులు అందాయి. నగర పోలీసు కమిషనరేట్‌లో నిర్వహించిన స్పందనకు 64 ఫిర్యాదులు అందినట్లు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 968/2022 in **A.T.C. No. 2/2019**

Between:
Katta Suryanarayana @ Simhabaludu ***...Petitioner***
AND
Kaki Jagadeka Sekhar and others ***...Respondents***

R-3: Palivela Kaleswari, W/o. late Srinivasa Rao, Hindu, aged 62 years, House wife, Gajuwaka, Visakhapatnam. ***...3rd Respondent***

పై నంబరు పిటిషన్‌లో 3వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 11-10-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.సురేష్‌కుమార్
ఆర్.ఎం.కృష్ణ
రాజమండ్రి
25-09-23 అడ్వకేట్స్, రాజమండ్రి

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE VIZIANAGARAM.
OS No 42/2007

Between:
Grandhi Koteswara Rao ....Petitioner
And:
Nadigam Suseela (died) and 2 others ......Defendants

NOTICE

Defendant No-2
Nandigam Raja Ramesh s/o late Durga Prasad, Door No.23-61-14, Dayalnagar, opp Bharat Gas, B.C. Rows, Peda Gantyada Mandal, Visakhapatnam Dist.

Please take notice that the above Suit stands posted to **19-10-2023** for notice to 2nd Defendant. you should appear in person or through an Advocate at **10-30 AM** on the above said date in the above court.

If you fail to appear on the said date the above matter will the decided exparte.

Nayani Kishore
Advocate,IIIrd Street,
Kothagraharam,
Vizianagaram
Cell: 9908822778

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
O.S. 96 / 2020

Between:
Angati Ramu . . . Plaintiff
And:
Ch.V.V.N.Murthy (died) and 2 others . . . Defendants

To,
R-2: Smt. Chinni Sanjana, W/o. Late Ch.V.V.N.Murthy, Hindu, aged about 32 years, R/o. D.No. 8-64, Anandapuram Village & Mandal, Visakhapatnam District.
R-3: Chy. Chinni Hemanth S/o. Late Ch.V.V.N.Murthy, Hindu, aged about 8 years, Minor Reptd his Mother Natural Guardian Smt. Chinni Sanjana (R2) - Rest do-

NOTICE

The plaintiff filed the suit against Defendant No.1 (Ch.V.V.N.Murthy) died and Defendants No.2 and D3 are added as D1 Legal representatives, the above matter is posted to **27-11-2023** for your appearance of D2 and D3 hence please take notice and appear before the Hon'ble Principal Junior Civil Judge's Court, Bheemunipatnam at **10-30 A.M.**, if you fail to appear either in person or through advocate the matter will be decided by the Hon'ble Court. By oder of the Hon'ble Court on **21-09-2023**

SRI N.RAVI KUMAR
Advocate,
Date : 25-09-2023 Bheemunipatnam

IN THE HON'BLE COURT OF THE JUDGE: ADDL. FAMILY COURT AT: VISAKHAPATNAM
F.C.O.P. 2213/2021

Between:
Alamanda Raju ...Petitioner
And:
1) Alamanda (Kandi) Rajini
2) Jaggupudi Rahul ...Respondents

NOTICE

To,
Respondent No.2 :
Jaggupudi Rahul,
S/o. not known to the Petitioner, aged about 50 years, R/at Thakuru Village, Paderu Mandal, Visakhapatnam District.

Please take notice that the above F.C.O.P.2213/2021 filed by the petitioner against you and 1st respondent for grant of divorce, under Section 10-A, (1) (a) (b) of Indian Divorce Act., and the matter stands posted to **29-09-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **29-09-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
G.V.A. KISHORE,
Advocate
Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A. 52/2022 in O.S.53/2021

Between
Kolli Sivaramamurthy ...Petitioner
And:
Dr. S. Lavanya and 4 others ...Respondents

NOTICE

To,
R-2: Uppada Gouri Shankar, S/o Gurayya, Aged 39 years, R/at D.No.38-22-20/3, 104 Area, Marripalem, Visakhapatnam -530018
R-3: M/s Sarvana Aawas Pvt Ltd., Rep. by Bobbili **R. Ramesh Naidu,** Regd. Office at D.No. 30-1-136/5, 2nd Floor, Pothuvari Street, Neelammavepachettu, Dabagardens, Visakhapatnam-530020.
R-5: Nagireddy Srinivasa Rao, S/o Balram, Aged 49 years, resident of D.No.50-99-9/1, T.P.T.Colony, Seethammadhara, Visakhapatnam-13.

Please take notice that the above named Petitioner has filed I.A. 52/2022 in O.S.53/2021 seeking to implead the petitioner in the said suit and the said matter is posted on **19-10-2023** for hearing. You are hereby required to appear before the Hon'ble court either in person or through duly instructed Advocate on **19-10-2023** at **10.30 A.M** to answer all material questions, failing which the above I.A will be heard and determined in your absence, and the Hon'ble court will proceed further in accordance with law.

(By order of the Hon'ble Court)
M. SYAM BABU,
Advocate, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.931/2022 in O.S.216/2022

Between:
Smt. Talasila Rajyalakshmi ...Petitioner/Plaintiff
And:
Haigreeva Farms & Developers, Rep. by its Partners & 3 others ...Respondents/Defendants

NOTICE

To,
R-2: Sri Chilukuri Jagadeeswarudu, S/o.Sri Rama Rao, Hindu, aged 62 years, Partner of Haigreeva Farms & Developers, D.No. 2-349/1, Old Dairy Farm, Adarsh Nagar, Visakhapatnam-40.
R-3: Smt. Chilukuri Radharani, W/o. Ch. Jagadeeswarudu, Hindu, aged 56 years, Partner of Haigreeva Farms & Developers, R/at Rest-do-

Please take notice that the above petition is filed to issue an ex-parte ad-interim injunction restraining the defendants from alienating the plaint schedule property in any manner to any third parties and the same stands posted to **20-10-2023** for your appearance either in person or through an Advocate at **10:30 A.M**. failing which the matter will be heard and decided ex-parte in your absence by the Hon'ble Court.

(By Order of the Hon'ble Court)
S. ARUN DEV,
Advocate,
Behind Hotel Taj, Maharanipeta,
Visakhapatnam,

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
O.S.216/2022

Between :
Smt. Talasila Rajyalakshmi ...Plaintiff
And:
Haigreeva Farms & Developers, Rep. by its Partners & 3 others ...Defendants

SUMMONS

To,
D-2: Sri Chilukuri Jagadeeswarudu, S/o.Sri Rama Rao, Hindu, aged 62 years, Partner of Haigreeva Farms & Developers, D.No. 2-349/1, Old Dairy Farm, Adarsh Nagar, Visakhapatnam-40.
D-3: Smt. Chilukuri Radharani, W/o. Ch. Jagadeeswarudu, Hindu, aged 56 years, Partner of Haigreeva Farms & Developers, R/at Rest-do-

Please take notice that the above suit is filed for the relief of specific performance of the agreement of sale dt.03-07-2010 executed by 1st defendant in favour of the plaintiff by directing the defendants to execute a registered sale deed in favour of the plaintiff after obtaining layout approval from VMRDA (erstwhile VUDA) at the expenses of plaintiff within the time stipulated by the Hon'ble Court and in case of their default, the Hon'ble Court to execute a registered sale deed on behalf of the defendants and other relieves etc., and the same stands posted to **20-10-2023** for your appearance either in person or through an Advocate at **10:30 A.M**. failing which the matter will be heard and decided ex-parte in your absence by the Hon'ble Court.

(By Order of the Hon'ble Court)
S. ARUN DEV, Advocate
Behind Hotel Taj, Maharanipeta,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.1682/2021

Between:
Sri Guntaboyina Sanyasi Rao ...Plaintiff
And:
Sri Chukka Appalaraju ...Defendant

SUMMONS

To,
The Defendant:
Sri Chukka Appalaraju,
S/o. Chukka China Ramulu, Hindu, aged about 32 years. R/at. D.No.53-23-35/2, Chaitanya Nagar, Maddilapalem, Visakhapatnam-13.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of amount of **Rs.1,57,320/-** with subsequent interest and costs and for other reliefs and the same stands posted to **08-11-2023** for your appearance either in person or through a pleader on the above said date at **10:30 A.M.** to answer all material questions failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(By Order of the Hon'ble Court)
B.K. NAIDU,
Advocate
Visakhapatnam.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE COURT AT VIZIANAGARAM
I.P. 18/2023

Between :
Porupureddy Ramana ....Petitioner
S/o. Krishnam Naidu, Hindu, aged about 49 years, resident of Cheemalavalasa Village, Bondapalli Mandal, Vizianagaram District.
And
1) Bajaj Finance and Loans being represented by its Branch Manager, Plot No. 164/A, Opp. Mee Seva Centre, above United Bank of India, Baba Metta, Vuda Layout, Ring Road, Vizianagaram-535002.
2) Cholamandalam Investment and Finance Company Limited, being represented by its Branch Manager, D.No. 20-21-2, Plot No. II, Vinayakanagar, Opposite Bhasyam Public School, Beside Punjab National Bank, Vizianagaram-535002
3) HDB Financial Services Ltd., being represented by its Branch Manager, Ground Floor D.No.4-2-22, Santhapeta South Ward, Ward No.4, Kotha Agraharam Main Ln, Area, Vizianagaram-535001.
4) Kinara Capital Financial Institution being represented by its Branch Manager, Plot No.1, Survey No. 5/18B Upper 1st Floor, Town Centre, 100 Ft. Ring Road, near Sun School, Dharmapuri, Vizianagaram-535002.
5) Fullerton India Credit Co. Ltd., being represented by its Branch Manager, Building No.7, Ground Floor, Vijay Mansion, Lower Tankbund Road, Siddarth Nagar, Vizianagaram-535002.
6) Top Neogrwoth-Business Loans being represented by its Branch Manager, Dondaparthy, Visakhapatnam.
7) Tata Capital Financial Institution being represented by its Branch Manager, NO. 49/24/10, 1st Floor Bajaj Tower, Sankara Matam Road, Santhipuram, Madhuranagar, Akkayyapalem, Visakhapatnam-530016.
8) RBL Bank Ltd., being represented by its Branch Manager, 47-1, Bhuvaneshwari Plaza, 1/4 Main Road, Diamond Park, Dwarakanagar, Visakhapatnam-530016.
9) Karri Gopal Reddy S/o. Not known, Hindu aged about 45 years, Ring Road, Srinivasa Nagar, Yuvatha Battala Shop, Near Venkateswara Swamy Temple, Vizianagaram, Mobile No. 9010407698
10) Lenka Ratnakar Naidu S/o. Sanyasi Appalanaidu, aged about 49 years, Hindu, working as Private Teacher, resident of Poram Village, Mentada Mandal, Vizianagaram District, Mobile No. 9676138950.
11) Panchadi Purushotham S/o. Sanyasappadu, Hindu aged about 42 years, Pavani Nagar, near Youth Hostel, K.L.Puram Road, Vizianagaram. Mobile No. 8008244429
12) Addala Varma Raju S/o. Not known, Hindu, aged about 42 years, S.V.N.Nagar, Ring Road, Vizianagaram. Mobile No. 8790824256
13) Koppali Satish S/o. Not known, Hindu, aged about 44 years, YSR Colony, Thotapalem, Pradeepnagar Road, Vizianagaram. Mobile No. 7989541153.
14) Mokara Suresh S/o. Pydinaidu, Hindu, aged about 35 years, resident of Padmavati Balaji Street, Vizianagaram, Mobile NO. 9490276306
15) Lenka Satish S/o. Appalanaidu, Hindu, aged about 32 years, resident of Gunkalam Village, Vizianagaram Mandal and District, Mobile No. 9502042143

ఇందుమూలముగా పైన తెలిపిన ప్రతివాదులందరికి తెలియజేయునది ఏమనగా విజయనగరం జిల్లా, బొండపల్లి మండలము, చామలవలస గ్రామ కాపురస్తులు పొరుపురెడ్డి క్రిష్ణంనాయుడు గారి కుమారుడు పొరుపురెడ్డి రమణ గారు తనకున్న అప్పులు చెల్లించ శక్తిలేని వాడనని తీర్పుచేయమని మరియు పైన తెలిపిన ప్రతివాదుల నుండి రక్షణ కల్పించమని శ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయనగరంలో I.P.No. **18/2023** పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల స్వయముగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని తే **02-11-2023** దిన ఉదయం గం॥ **10-30** ని॥ పైన తెలిపిన కోర్టులో హాజరు కావలెనని, లేని పక్షంలో శ్రీకోర్టు వారు పరోక్షంగా తీర్మానించడమగునని ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసుగా తెలియజేయున్నాము.

K.SEETHAM NAIDU
Advocate
Neelivada (Vill), Bondapalli (M),
Vizianagaram. Mobile : 9490824959

అంగన్‌వాడీలపై నిర్బంధకాండ

ద్వారకా కాంప్లెక్స్ వద్ద రోడ్డుపై బైఠాయించిన అంగన్‌వాడీలు

(మొదటి పేజీ తరువాయి..)

చేయాల్సిందేనన్నారు. కనీస వేతనం ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పని భారం తగ్గించాలన్నారు. అరెస్టయిన వారిని సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.కృష్ణారావు పరామర్శించారు. అంగన్‌వాడీ పోరాటానికి మద్దతు తెలిపారు.

అనకాపల్లి : సిఐటియు కార్యాలయం నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ మీదుగా అంగన్‌వాడీలు భారీ ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ చౌక్ సెంటర్‌లో మానవహారం చేపట్టారు. అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్‌రావు, ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మజ్జి నాగశేషు మాట్లాడారు. అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఆన్‌లైన్ పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలన్నారు. బిల్లులపై ట్రెజరీ కమీషన్లు తీసుకోవడం ఆపాలన్నారు. చిన్నచిన్న కారణాలతో జీతం కోతలు ఆపాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పీడీ అనంతలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.దుర్గారాణి, కోశాధికారి వి.రమణమ్మ, నాయకులు కాసులమ్మ, జయ, వెంకటలక్ష్మి, సిఐటియు జిల్లా కోశాధికారి వివి.శ్రీనివాసరావు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాణిక్యం, వరలక్ష్మి, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. అక్రమ అరెస్టులను ఎఐటియుసి నాయకులు కోన లక్ష్మణ ఖండించారు.

చోడవరం : చలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకోవడంలో భాగంగా సిఐటియు జిల్లా నాయకులు జి.వరలక్ష్మిని సోమవారం చోడవరం పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

అనకాపల్లిలో మానవహారం నిర్మించిన అంగన్‌వాడీలు

నేరాలు ఘోరాలు

చిట్టీల పేరుతో కుచ్చుటోపీ !

- రూ.1.50 కోట్లకు ఎగనామం

- లబోదిబోమంటున్న బాధిత మహిళలు

- ఘరానా మోసంపై పోలీసులకు ఫిర్యాదు

ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధిత మహిళలు

ప్రజాశక్తి- మాధవధార : చిట్టీలు, ఆర్‌డి, ఫిక్స్‌డ్‌డిపాజిట్ల పేరుతో ఇద్దరు మహిళలకు నగరంలోని పలువురు మహిళలను మోసగించి, రూ.1.50కోట్ల మేర కుచ్చుటోపీ పెట్టారని బాధితులు లబోదిబోమంటున్నారు. దీనిపై పోలీసులను ఆశ్రయించి, తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. బాధిత మహిళలు చెప్పిన వివరాలివి.

విశాఖ ఎయిర్‌పోర్ట్ జోన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కరసా ప్రాంతంలో నివాసముంటున్న బోర రాణి కిరణ్మయి, బోర శ్రీదేవి అనే ఇద్దరు మహిళలు ధోనిక రెడ్డి లక్కీ స్కీం పేరుతో మాధవధార ప్రాంతానికి చెందిన మహిళలకు రూ.20లక్షలు ఎగవేసి కుచ్చుటోపీ పెట్టారు. ప్రజల నుంచి ముఖ్యంగా మహిళల నుంచి వరలక్ష్మి, పప్పుల చీటీ, పాటచీటీ,ఆర్‌డి, ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల పేరుతో డబ్బులు వసూలు చేసి, గతేడాది ఇవ్వాల్సిన రూ.12లక్షలను తమ వద్దే డిపాజిట్‌గా ఉంచుకుని, వాటికి వడ్డీతో కలిపి ఈ ఏడాది కట్టిన రూ.10లక్షలతో కలిపి ఇస్తామని నమ్మబలికారు. తీరా డబ్బులు చెల్లించాల్సి సమయంలో టోకరా ఇవ్వడంతో లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. కేవలం మాధవధార ప్రాంతంలోనే రూ.20లక్షలను ఎగేశారని, నగరంలోని పలు ప్రాంతాల్లో దాదాపు కోటిన్నర వరకు మోసగించినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇవ్వాలని అడిగితే, తిరిగి తమపైనే కేసు పెట్టారని ఆవేదన చెందుతున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు తమకు న్యాయం చేయాలని బాధిత మహిళలు పప్పల శ్రీదేవి, పేడాడ శైలజ, నంబాళ్ల తరంగిణి, పప్పల రమాదేవి, నంబాళ్ల కన్నారావు, నీలమ్మ, నంబాళ్ల నీలిమ, నంబాళ్ల కన్య తదితరులు వేడుకుంటున్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి - ఆరిలోవ : రహదారి ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్ఐ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం విశాలాక్షినగర్ బివికె స్కూలు విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. లైసెన్సు లేనివారు, మైనర్లు వాహనాలు నడపడం నేరమని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృతి చేశారు..

బాలుకు ఘననివాళి

ప్రజాశక్తి-సీతమ్మధార: వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో గానగంధర్వుడు ఎస్.పి.బాలసుబ్రమణ్యం తృతీయ వర్ధంతిని సోమవారం విశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహించారు. ముందుగా బాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సంస్థ కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ బాలు మన మధ్య భౌతికంగా లేకపోయినా, ఆయన పాటలతో ప్రజల్లో చిరంజీవిగా నిలిచిపోయా రన్నారు. ఈ సందర్భంగా బాలు నటించిన మిథునం చిత్రాన్ని ప్రదర్శించారు. అనంతరం చిత్రంపై సమీక్ష జరిగింది. సమావేశంలో కాశీ విశ్వేశ్వరరావు, శ్రీమన్నారాయణ, బి.చిన్నారావు, బాబ్జీ, అనురాధ పాల్గొన్నారు.

మత్స్యకారుల ఫోరం చైర్మన్‌గా జగన్నాథం

ప్రజాశక్తి -భీమునిపట్నం : కాంగ్రెస్ పార్టీ మత్స్యకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్‌గా భీమిలికి చెందిన కదిరి జగన్నాధంను, ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నియమించారు. సోమవారం విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ మేరకు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ , రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా 'చుక్క' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- కరాస : జివిఎంసి 90వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి చుక్క ప్రసాదరెడ్డి జన్మదిన వేడుకలు అక్కిరెడ్డిపాలెం విశాఖ డెయిరీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వైసిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సమక్షంలో అభిమానులు, కార్యకర్తలు మధ్య ప్రసాద్‌రెడ్డి కేకు కట్‌చేశారు. పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.90 వ వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను పాల్గొన్నారు.

భీమిలి తహశీల్దార్‌గా రమేష్

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండల తహశీల్దార్‌గా సిహెచ్ వెంకటరమేష్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. విశాఖ కలెక్టరేట్‌లో డి విభాగం కోఆర్డినేటర్‌గా పనిచేసిన రమేష్‌ను బదిలీపై భీమిలి తహశీల్దార్‌గా నియమించారు. కాగా భీమిలి తహశీల్దార్‌గా పనిచేసిన కోరాడ వేణుగోపాల్‌ను పద్మనాభం బదిలీ చేశారు.

సందడిగా గ్రాప్లింగ్ రెజ్లింగ్ పోటీలు

ప్రజాశక్తి పిఎం పాలెం: గ్రాప్లింగ్ విశాఖ జిల్లా అసోషియేషన్ ఆధ్వర్యంలో 3వ ఎపి రాష్ట్ర జూనియర్స్, సీనియర్స్ బాల, బాలికల గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను చంద్రంపాలెం ఉన్నత పాఠశాల వేదికగా 23,24 తేదీలలో నిర్వహించారు. 13జిల్లాల నుంచి 250మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మొదటి స్థానంలో నెల్లూరు, రెండో స్థానంలో తిరుపతి, మూడో స్థానంలో విశాఖపట్నం జట్లు నిలిచాయని నిర్వాహకులు తెలిపారు. ఇందులో 80 మంది పతకాలు సాధించారని తెలిపారు. హర్యానాలో మహర్షి దయానంద్ యూనివర్సిటీలో ఈ నెల 28 నుండి వచ్చే నెల రెండో తేదీ వరకు జరుగునున్న జాతీయస్థాయి పోటీల్లో వీరంతా పాల్గొంటారని ఎపి గ్రాప్లింగ్ కమిటీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం సుందర్ రెడ్డి, విశాఖ జిల్లా ప్రెసిడెంట్ బి జగదీశ్వరరావు, జనరల్ సెక్రెటరీ పి మురళి, ట్రెజరర్ బి రామచంద్రరావు అన్నారు. విజేతలకు మెడల్స్ ప్రశంస పత్రాలను అందించారు. కార్యక్రమంలో చంద్రంపాలెం పిడి పెంటకోట రాము పాల్గొన్నారు.

స్పందనకు ఆరు వినతులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆరు వినతులు వచ్చాయి. జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము పాల్గొని, పట్టణ ప్రణాళిక విభాగం, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి చెరో రెండు, రెవెన్యూ, ప్రజారోగ్యం విభాగాలకు సంబంధించి చెరొక వినతిని స్వీకరించారు. ఆయా అర్జీల పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు పంపినట్లు జెడ్‌సి రాము వెల్లడించారు.

ఏడాది పొడవునా బర్దన్ శత జయంతి వేడుకలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : సిపిఐ జాతీయ కార్యదర్శి, కీర్తిశేషులు ఎబి.బర్దన్ శత జయంతి ప్రారంభ వేడుకను సిపిఐ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి బర్దన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, ఈ ఏడాది పొడవునా బర్దన్ శత జయంతి వేడుకలు సిపిఐ ఆధ్వర్యాన నిర్వహించనున్నట్లు తెలిపారు. సభలు, సదస్సులు, చర్చా గోష్టి తదితర కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్, జిఎస్‌జె.అచ్యుతరావు, ఎం.మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన టేబుల్ టెన్నిస్ టోర్నీ

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : గీతం యూనివర్సిటీలో సెప్టెంబర్ 22 నుంచి నిర్వహిస్తున్న ఏపీ స్టేట్ టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీతం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గౌతమరావు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ టేబుల్ టెన్నిస్ జనరల్ సెక్రటరీ విశ్వనాథ్ హజార్రె విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జెకె.నాయక్ విజయప్రకాష్, గీతం డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ విజయ్ కుమార్, ఉపాధ్యాయ, ఆల్ ఇండియా క్యారమ్ ఫెడరేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నీరజ్ సంపతి, ఎస్ఎంఎస్ డెంటల్ చైర్మన్ బి.శ్రీధర్, విశాఖ జిల్లా టేబుల్ టెన్నిస్ కార్యదర్శి డివిఎస్‌వై.శర్మ పాల్గొన్నారు.

విజేతలు వీరే...

ఈ టోర్నమెంట్‌లో విశాఖపట్నంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో చదువుతున్న ఎం.మోహిత గాయత్రి అండర్-19 బాలికల విభాగంలో వెండి పతకం, మహిళల విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఎవిఎన్ కళాశాలలో చదువుతున్న మహీధర్ వర్మ అండర్-19 విభాగంలో వెండి, అండర్ 17లో కాంస్య పతకాన్ని, పురుషుల విభాగంలో వెండి పతకం సాధించారు.

పంపు ఆపరేటర్‌ను నియమించరూ..!

ప్రజాశక్తి- పెందుర్తి : అధికారులను నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్నామని 95వ వార్డు మరిడిమాంబ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. కాలనీలో పనిచేస్తున్న పంప్ ఆపరేటర్‌ను రెండు నెలల క్రితం వెనక్కు తీసుకోవడంతో 300కుటుంబాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. రెండు బ్లాక్‌లకు పంపు ఆపరేటర్‌ను కేటాయించకుండా ఉన్న ఒక్కరిని వెనక్కు తీసుకోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. దీనిపై స్థానిక కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడారన్నారు. నెలరోజుల్లో సమస్యను పరిష్కరిస్తామన్న అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించితగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బెంగళూరులో 'అరకు వేలీ కాఫీ' పెవిలియన్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : బెంగళూరులో ఈ నెల 25 నుంచి 28 వరకు జరుగుతున్న ప్రపంచ కాఫీ కాన్ఫరెన్స్‌లో అరకువేలీ కాఫీ ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌ను అరకు పార్లమెంట్ సభ్యులు జి.మాధవి, జిసిసి ఉపాధ్యక్షులు మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్ కుమార్, పాడేరు ఐటిడిఎ పిఒ వి.అభిషేక్ బెంగళూరులో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'అరకు వేలీ' కాఫీ అంతర్జాతీయ ఖ్యాతిని పొందిందని ఎంపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిసిసి, ఐటిడిఎ, కాఫీ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

27న విద్యుత్ ఛార్జీల భారంపై నిరసన

ప్రజాశక్తి -గాజువాక : రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాలకు వ్యతిరేకంగా ఈనెల 27న విశాఖ నగరం సీతమ్మధారలోని ఎపిఇపిడిసిఎల్ కేంద్రం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన చేపట్టనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు పిలుపు నిచ్చారు.

సోమవారం పెదగంట్యాడ సిపిఐ పోతిన సన్యాసిరావు భవనంలో నిర్వహించిన గాజువాక నియోజకవర్గ సిపిఐ సమావేశంలో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో ఏడుసార్లు కరెంటు ఛార్జీలుపెంచి, వినియోగదారులపై రూ.50 వేల కోట్ల భారం వేశారన్నారు. స్మార్ట్‌మీటర్ల పేరుతో మరో దోపిడీ చేస్తున్నారన్నారు ఛండీగఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో స్మార్ట్ మీటర్ ధర రూ.7900 లోపు ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం వారి అనుయాయులకు మేలు చేకూర్చేందుకు ఒక్కో స్మార్ట్‌మీటర్‌ను రూ.32వేలకు ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు.

సమావేశంలో కసిరెడ్డి సత్యనారాయణ, యేల్లేటి శ్రీనివాసరావు, జి ఆనంద్, కె అచ్యుత రావు, తాండ్ర కనకరాజు, పల్లేటి పోలయ్య, రాజబాబు, వై నందన్న, సాంబమూర్తి విష్ణుమూర్తి, వనజాక్షి, పిల్ల సూర్యపద్మ పాల్గొన్నారు.

మధురవాడ : పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న సీతమ్మధార ఎపిఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపట్టే నిరసన జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం 7వ వార్డు కళానగర్, శ్రీకృష్ణానగర్ తదితర ప్రాంతాల్లో సిపిఐ నాయకుడు మరుపల్లి పైడిరాజు ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలు పంచి ప్రచారం చేశారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మధురవాడ ఏరియాకార్యదర్శి వి సత్యనారాయణ, నేతలు జి.వేళంగినిరావు, ఎం సన్నిపాత్రుడు, పి రమణ, కైలాస్ తదితరులు పాల్గొన్నారు

దువ్వాడ విసెజ్‌లో టిడిఎస్ నిబంధనలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఆదాయపన్ను శాఖ అధికారి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ: దువ్వాడలో విసెజ్‌లో ఆంధ్రప్రదేశ్, యానాంలోని ప్రైవేట్ సెజ్‌ల్లోని యూనిట్లు, ఇఒయులకు ఆదాయపు పన్ను టిడిఎస్ నిబంధనలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆదాయపు పన్ను అదనపు కమిషనర్ కొల్లిపాక శ్రీనివాసు, ఆదాయపు పన్ను డిప్యూటీ వై విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్గొని, టిడిఎస్‌నిబంధనలు, దేశ నిర్మాణంలో టిడిఎస్ ప్రాముఖ్యతను వివరించారు. జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్ కె.రోషిణి మాట్లాడుతూ, విసెజ్, వివిధ సెక్షన్లు గురించి ముందస్తు అవగాహనలో ఆదాయపు పన్ను శాఖ కృషిని ప్రశంసించారు. ఆదాయపు పన్ను చట్టం, 1961 నిబంధనలను సెజ్‌లోని అన్ని యూనిట్లు పాటించాలని కోరారు. సమావేశంలో ఆదాయపు పన్ను అధికారి జి రవిశంకర్, ఆదాయపన్నుశాఖ ఇన్‌స్పెక్టర్ పి.వి. రమేష్, ఉమామహేశ్వరరావు, సీనియర్ ట్యాక్స్ అసిస్టెంట్ సిహెచ్ భావన్నారాయణ, వివిధ సెజ్ యూనిట్ల నుండి 100 మంది ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు

ఆరోగ్య రంగంలో ఫార్మసిస్ట్‌ల పాత్ర కీలకం

ప్రజాశక్తి- మధురవాడ: ఆరోగ్యరంగంలో ఫార్మసిస్ట్‌ల పాత్ర కీలకమని, ముఖ్యంగా వైద్య ఆరోగ్యరంగాన్ని గ్రామీణ ప్రాంతాలలో బలోపేతానికి కమ్యూనిటీ ఫార్మశీకి ప్రాధాన్యత పెరగాలని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ప్రో వైస్‌ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి అన్నారు. ప్రపంచ ఫార్మసిస్ట్‌ల దినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఫార్మశీలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, ఫార్మశీ రంగం విస్తరిస్తున్న నేపథ్యంలో నిపుణులకు అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. గీతం స్కూల్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్ మాట్లాడుతూ ఫార్మసిస్ట్‌లపై గురుతర బాధ్యత ఉందన్నారు. వృత్తి విలువలను పాటిస్తూ వైద్యఆరోగ్య రంగంలో ప్రమాణాలు నెలకొల్పాలన్నారు. అధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రాజా మాట్లాడుతూ మానవాళి ప్రాణాలను రక్షించే ఔషధాల అభివృద్ధిలో, తయారీలో, ప్రజల వినియోగానికి అందించడంలో ఫార్మసిస్ట్‌ల పాత్ర ముఖ్యమైనదన్నారు. ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్ సంధానకర్తగా వ్యవహరించారు. ప్రపంచ ఫార్మసిస్ట్‌ల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

ఫార్మసీ రంగంలో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి -తగరపువలస : ఫార్మసీ రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని ఎయు సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ సైంటిఫిక్ రీసెర్చ్ స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ కెవి రమణమూర్తి విద్యార్థులకు సూచించారు. సోమవారం ప్రపంచ ఫార్మసిస్ట్‌ల దినోత్సవం సందర్భంగా అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, ఫార్మశీ ప్రాక్టీస్ పరిశోధనలో ఉపయోగించే గుణాత్మక,పరిమాణాత్మక విధానాలను వివరించారు. ఎయు కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యుటికల్ సైన్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ కె ఈశ్వ ర్‌కుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంబివి రాజు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఉమాశంకర్ పాల్గొన్నారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

ఫార్మశీ విద్యార్థుల ర్యాలీ

ప్రపంచ ఫార్మాసిస్ట్స్ డే సందర్భంగా స్థానిక అవంతి ఫార్మసీ కళాశాల విద్యార్థులు తగరపువలస పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంబివి రాజు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి ఉమాశంకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం అందజేత

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు కాపులుప్పాడ సచివాలయం క్లస్టర్ -18 పరిధిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎంర్డెడ్డి నర్సయ్యమ్మ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకం వర్తించగా, తక్షణసాయం కింద రూ.పదివేలను సోమవారం స్థానిక కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు బాధిత కుటుంబానికి అందజేశారు.

సిఐటియు నాయకులు సత్యనారాయణ మృతి

పలువురు నివాళి

సత్యనారాయణ పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న అజశర్మ, ఇన్‌సెట్‌లో సత్యనారాయణ (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - గోపాలపట్నం, కలెక్టరేట్ : సిఐటియు నాయకులు పైడా సత్యనారాయణ గుండెపోటుతో సోమవారం మృతిచెందారు. స్నేహితులతో కలిసి పైడి భీమవరానికి గృహప్రవేశం నిమిత్తం వెళ్లిన ఆయనకు అక్కడ ఛాతీలో నొప్పి వచ్చి అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. దీంతో మిత్ర బృందం, సిపిఎం, సిఐటియు నాయకులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. సత్యనారాయణ మింది గ్రామంలో 1954 ఏప్రిల్ 23న నారాయణమ్మ, అప్పారావు దంపతులకు జన్మించారు. బిహెచ్‌పివిలో 1975లో కాంట్రాక్టు కార్మికునిగా చేరారు. 1980లో పర్మినెంట్ అయ్యారు. 2012 ఏప్రిల్ 30న సీనియర్ స్టోర్ కీపరుగా ఉద్యోగ విరమణ పొందారు. ఉద్యోగిగా పనిచేసినంత కాలం సిఐటియు, సిపిఎం సభ్యునిగా కొనసాగారు. ఉద్యోగ విరమణ తరువాత సిపిఎం గోపాలపట్నం జోన్ కమిటీ సభ్యునిగా, సిఐటియు జోన్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సింహాచలం భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారు. సత్యనారాయణ కుమారుడు శ్రీలంకలో ఉన్నారు. అంత్యక్రియలు మంగళవారం వేపగుంట దరి అప్పన్నపాలెంలో నిర్వహించనున్నారు. మృతి అనంతరం సత్యనారాయణ కళ్లను ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంకుకు దానం చేశారు.

కార్మికోద్యమానికి తీరనిలోటు : జగ్గునాయుడు, అజశర్మ

సత్యనారాయణ ఆకస్మిక మతి కార్మికోద్యమానికి తీరని లోటు అని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు అన్నారు. మరణవార్త అందిన వెంటనే జగ్గునాయుడుతో పాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి.ప్రభావతి, గోపాలపట్నం జోన్ కార్యదర్శి బి.వెంకటరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి. కుమార్, కోశాధికారి ఎస్.జ్యోతీశ్వర రావు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు, సిపిఎం నాయకులు బి.రమణి, అనంతలక్ష్మి, రెడ్డి నానాజీరావు, రాజారావు, వెంకట్రావు, అప్పలరాజు, రాంబాబు, కోటేశ్వరరావు, లావణ్య, కుమారి, వి.ప్రభావతి, శంకరరావు, జగన్నాథ స్వామి తదితరులు సత్యన్నారాయణకు నివాళిర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, వార్వా, నివాస్ నాయకులు బిబి.గణేష్, పిట్టా నారాయణమూర్తి వేర్వేరు ప్రకటనల్లో సంతాపం ప్రకటించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

5న ఉక్కు రక్షణ బహిరంగ సభ

పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న సిసిఎం నేత రాంబాబు

ప్రజాశక్తి -గాజువాక : ఉక్కు రక్షణ బైక్‌యాత్ర ముగింపు సందర్భంగా వచ్చేనెల 5న కూర్మన్నపాలెం వద్ద నిర్వహించే బహిరంగసభను జయప్రదం చేయాలని సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు పిలుపునిచ్చారు.. సోమవారం గాజువాకలో పారిశుధ్య కార్మికులతో సమావేశంలో మాట్లాడుతూ స్టీల్‌ప్లాంటు పరిరక్షణ, గాజువాక అభివృద్ధి, నిర్వాసితులకు ఉపాధి కల్పనకు సిపిఎం నిరంతరం పోరాడుతోందన్నారు. విశాఖ ఉక్కును కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 5న బహిరంగసభకు సిపిఎం నేత సీతారాం ఏచూరి హాజరౌతారన్నారు. జివిఎంసి పారిశుధ్యం, తాగునీరు, యుజిడి, మలేరియా, వెటర్నరీ, డ్రైవర్స్, తదితర కార్మికులు బహిరంగ సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గొలగాని అప్పారావు, హేమకుమార్, బాబ్జి, దేవుడు, లక్ష్మి, పుష్ప పాల్గొన్నారు.

29న విజయవాడలో కెవిపిఎస్ మహాధర్నా

పోస్టర్ ఆవిష్కరిస్తున్న భాగం లక్ష్మి తదితరులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని నీరు గార్చే 41 సిఆర్‌పిసిని రద్దు చేయాలని, సబ్ ప్లాన్ చటాన్ని పటిష్టంగా అమలు చేయాలని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను 300 యూనిట్లకు పెంచాలని డిమాండ్ చేస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఈ నెల 29న జరుగనున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ భీమిలిలో సోమ వారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. స్థానిక ఎఎంసి కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాగం లక్ష్మి, సభ్యులు ఎం వెంకట శివ, దళిత సంఘం నాయకులు పి నరసింగరావు, భాగం కృష్ణ, గుర్రపు వెంకటరమణ, బి కొండబాబు, కృష్ణ, రవ్వ అప్పారావు పాల్గొన్నారు

కొత్త స్టేడియం నిర్మాణానికి సహకారం

బిసిసిఐ సెక్రటరీకి విన్నవిస్తున్న ఎసిఎ నేతలు

ప్రజాశక్తి -పిఎం పాలెం: వైజాగ్‌లో కొత్తగా అంతర్జాతీయ స్టేడియం నిర్మాణానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు (బిసిసిఐ) సెక్రటరీ జైషా హామీ ఇచ్చారని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఎసిఎ) అధ్యక్షులు పి.శరత్‌చంద్రారెడ్డి, కార్యదర్శి ఎస్ఆర్. గోపినాథ్‌రెడ్డి, ట్రెజరర్ ఎవి. చలం తెలిపారు.

సోమవారం బిసిసిఐ 92వ వార్షికోత్సవ సమావేశంలో ఆంధ్ర క్రికెట్ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై బిసిసిఐ అధ్యక్షులు రోజర్‌బిన్నీ, సెక్రటరీ జై షా, ఉపాధ్యక్షులు రాజీవ్ శుక్లా తదితరులతో చర్చించారు. త్వరలో విశాఖ వస్తానని జైషా హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సాంకేతిక విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-పిఎం పాలెం: పూర్ణ మార్కెట్‌లోని విజయేంద్ర వ్యాయమ మండలిలో విశాఖ డిస్ట్రిక్ట్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ టోర్నమెంట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సాంకేతిక కాలేజీ విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచారు. సాంకేతిక విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కాలేజీ ఎంబిఎ విద్యార్థి ఎన్.మోహన్ రాకేష్ స్వర్ణపతకాన్ని, బి.టెక్ మెకానికల్ విద్యార్థి ఎవి. శ్యామ్ కుమార్, బి.టెక్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థిని ఎమ్. శ్యామల రజత పతకాలను సాధించారని కళాశాల కోచ్ ఇవివిఎస్. శివకుమార్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ ఎమ్. సురేష్, ఎన్.రాజారావు తెలిపారు. విజేతలను ఆళ్వార్‌దాస్ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాహుల్ ఆళ్వార్ దాస్ అభినందనలు తెలిపారు. సాంకేతిక టెక్నికల్ క్యాంపస్ ఎగ్జిక్యూ టివ్ ఆఫీసర్ మధు బాట్, కో ఆర్డినేటర్ ఎ.నాగేశ్వరరావు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్. ఆనంద్ చందులాల్, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్‌సి.అనిల్ అభినందించారు.

అంధ విద్యార్థుల ప్రతిభ

మధురవాడ: కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని సాగనగర్ అంధుల పాఠశాల విద్యార్థులు నిరూపించారు. విజయ ఆంధ్ర వ్యాయామ మండలి వెలంపేటలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విశాఖపట్నం, ప్రభుత్వ అంధఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థినులు జె. చంద్రకళ,పి. ఇందిర, పి. కరుణ కుమారి, యస్. సుజాత సత్తా చాటారు. వివిధ విభాగాలలో. ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రధానాచార్యులు జి. తిరుమల ప్రసాద్ తెలిపారు. వీరికి పాఠశాల సిబ్బంది, తోటి విద్యార్థినులు శుభాకాంక్షలు తెలిపారు.శిక్షణనిచ్చిని పిఇటి రవికుమార్‌ను అభినందించారు.

28న షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి -ఆనందపురం: షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28న జిల్లాస్థాయి సబ్ జూనియర్ బాలుర ఎంపికలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు ఇల్లాపు వెంకటరావు (జగన్), కార్యదర్శి ముద్దాడ కిషోర్ కుమార్ తెలిపారు. మధురవాడ ది గ్లోబ్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఎంపికల్లో గ్లోబ్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణకిషోర్, లలిత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామకృష్ణ పాల్గొంటారన్నారు.

2007 ఏప్రిల్ ఒకటిలోగా జన్మించిన 16ఏళ్లలోపు క్రీడాకారులు అర్హులని, ఎంపికైనవారు వచ్చేనెల 18.19 తేదీలలో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలలో పాల్గొంటారన్నారు. ఎంపికలకు వచ్చేవారు ఆధార్ కార్డుతో రావాలని, మరిన్ని వివరాలకు 88860 11769 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

జిపిఎస్‌ను వ్యతిరేకిస్తూ ఫ్యాప్టో ధర్నా

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఫ్యాప్టో, ఎపిసిపిఎస్‌ఇఎ నాయకులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న గ్యారంటీ పెన్షన్ స్కీమ్‌ని వ్యతిరేకిస్తూ ఫ్యాప్టో, ఎపిసిపిఎస్‌సిఎ ఆధ్వర్యంలో సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా చైర్మన్ గొంది చినబ్బాయ్ మాట్లాడుతూ పెన్షన్ అంటే ఉద్యోగికి, రిటైర్మెంట్ తరువాత ప్రభుత్వం చెల్లించే భరణం, జీవన భృతి అని, అంతేగాని ప్రభుత్వం ఉద్యోగి నుండి చందా వసూలు చేసి, పెన్షన్ ఇస్తామని చెప్పడం సరికాదని పేర్కొన్నారు. డిఏలు, పీఆర్‌సిలు వర్తించని జిపిఎస్ విధానం తమకొద్దన్నారు. ఎపిసిపిఎస్ సిఎ రాష్ట్ర అధ్యక్షులు రొంగలి అప్పలరాజు మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేస్తామని చెప్పిన జగన్ ఓపిఎస్ బదులు జిపిఎస్‌ను తెర మీదకి తెచ్చి ఉద్యోగులను మోసం చేశారన్నారు. అనంతరం ఫ్యాప్టో, ఏపీ సీపీఎస్సీఏ నాయకులు జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఏపీటీఎఫ్ నాయకులు తమరాన త్రినాథ్, డిటిఎఫ్ నాయకులు డి.మధు, యుటిఎఫ్ నాయకులు జి.గాయత్రి, పిఆర్‌టియు నాయకులు గోపీనాథ్, పెద్ది నాయుడు, భాషా సంఘం నాయకులు రామకృష్ణ తదితరులు ధర్నా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ వై.సుధాకర్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎన్. సన్యాసి నాయుడు, కో-చైర్మన్ సాయి ప్రసాద్, ప్రేమ్ కుమార్, ఎం.శ్రీను, సిపిఎస్ సంఘం నాయకులు కోరుకొండ సతీష్, సూర్య ప్రకాష్, గౌరి నాయుడు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ (విశాఖ) : జిపిఎస్ ఉపసంహరించుకొని, ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని ఫ్యాప్టో రాష్ట్ర కో-కన్వీనర్ జోజిబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు చేస్తామని జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. నాలుగున్నరేళ్ల తర్వాత జిపిఎస్ పేరిట మెడ మీద కత్తి పెట్టడం సరికాదన్నారు. తమకు ఓపిఎస్ ఉండాలని, జిపిఎస్ వద్దు అని స్పష్టంచేశారు. ఫ్యాప్టో జిల్లా అధ్యక్షులు కొటాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ముత్యాల సతీష్

పేద విద్యార్థికి ఎంవిఆర్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అనకాపల్లి : రఘు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న పేద బాలికకు ఎంవిఆర్ ట్రస్టు తరుపున పట్టణంలోని నరసింగరావు పేట ఎంవిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో సోమవారం ఆర్థిక సాయాన్ని ప్రముఖ వ్యాపార వేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు ముత్యాల సతీష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు వలనే సుస్థిరమైన జీవితాన్ని ఏర్పడుతుందని తెలిపారు. పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు తమ ట్రస్ట్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ చేయాలని ఎస్ఎస్ఎ ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి : సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడంతో పాటు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. క్రమబద్ధీకరణ చేయాలని, డ్యూటీ సర్టిఫికెట్ విధానం రద్దు చేయాలని, వేతనాలు ట్రెజరీ నుంచి చెల్లించాలని, జీవో నెంబర్ 65 రద్దు చేయాలని, కాంప్లెక్స్ ఎకౌంటబిలిటీ కొనసాగించాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజీ ఇవ్వాలని, మినిమం టైం స్కేల్, డిఎ, హెచ్‌ఆర్‌ఏతో పాటు క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లకు మూడువేల రూపాయల ట్రావెలింగ్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సచివాలయాల్లో ఎడ్యుకేషన్ అసిస్టెంట్లుగా నియమించాలని, చైల్డ్ కేర్ లీవ్స్, మెటర్నిటీ లీవులు అనుమతించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ మంజూరు చేయాలని, రద్దు చేసిన మొబిలిటీ సపోర్టు గ్రాంటు ఒక్కో పాఠశాలకు 2 వేల రూపాయలు ఇవ్వాలని, ఈపీఎఫ్, ఈ ఎస్ఐ హెల్త్ కార్డు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రామచంద్ర, శంకర్, కేవిఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

హక్కు పత్రాలు ఇచ్చే వరకూ నిరసన ఆగదు

ప్రజాశక్తి-అనకాపల్లి : హద్దులతో సహా హక్కు పత్రాలు ఇచ్చేదాకా నిరసన ఆగదని కుంచంగి, కూండ్రం, రొంగలివానిపాలెం ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చిన రైతులు స్పష్టం చేశారు. తమ డిమాండ్లపై జగనన్న అర్బన్ హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రాంతాల్లో సోమవారం వంటా - వార్పు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాలుగా 160 కుటుంబాలకు పైగా ఉన్న లబ్ధిదారులను అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తమను మోసం చేసిందన్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బాధితులు పాల్గొన్నారు.

కరువు జిల్లాగా ప్రకటించాలని వినతి

వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి- కె.కోటపాడు

అనకాపల్లి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయనిబాబు మాట్లాడుతూ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులకు పరిహారం అందించాలని, పంట రుణాలు రద్దు చేయాలని, స్వల్పకాలిక పంటలకు అవసరమైన విత్తనాలు ఉచితంగా రైతులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం 11 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు రమేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు ఎర్ర దేవుడు, గొర్ల మహేష్, వనము సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి : యలమంచిలి మండలంలో వర్షపాతం తగిన స్థాయిలో కురువనందున కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, పెంజెరువు దిగువ ఆయకట్టు రైతులు ఉడుపులే లేక పొలాలు బీడుబారుతున్నాయని ఈ పరిస్థితులు సమీక్షించి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, తక్షణం నష్టపరిహారం చెల్లించాలని జిల్లా రైతుసంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రి అప్పారావు సోమవారం తహశీల్దారు రాణిఅమ్మాజీకి వినతిపత్రం అందజేశారు. రైతులకు, కూలీలకు ఉపాధి కల్పించాలని, నీరు పారడానికి అడ్డంకులు సృష్టిస్తున్న గేట్లు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెంజరువు కింద పాక్షికంగా ఉడుపులు జరిగినా, 70 రోజులు దాటిన ముదురు ఆకు ఉడవడం వలన దిగుబడి రాదని, తక్షణం రైతులకు నష్టపరిహారం ఎకరాకు కనీసం రూ.20వేలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు నాయకులు నగరెడ్డి సత్యనారాయణ, ఆడారి ఆదిమూర్తి, రమణబాబు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపిక

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు వీరే

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని ముసిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నియోజవర్గ స్థాయి క్రీడా పోటీల్లో తమ సత్తా చాటి జిల్లా స్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్చార్జి హెచ్‌ఎం అప్పలరామ్ తెలిపారు. ఇటీవల చీడికాడ మండలంలో జరిగిన నియోజవర్గ స్థాయి క్రీడా పోటీల్లో జి. దేవి (8వ తరగతి), కాస్యల (7వ తరగతి), జి.లీల (8వ తరగతి), బి. దీపిక (7వ తరగతి), తేజస్విని (పదవ తరగతి) జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం అప్పల రామ్ తెలిపారు. విద్యార్థులను ఆంగ్ల ఉపాధ్యాయులు పెద్దాడ వెంకటరమణ, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

క్రీడల్లో వడ్డాది విద్యార్థుల ప్రతిభ

వడ్డాది : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గం ఆటల పోటీల్లో వడ్డాది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు ఈనెల 22 23 తేదీల్లో చోడవరంలో నిర్వహించు అండర్ 14 17 విభాగాల్లో. వడ్డాది శ్రీ కేపిడి జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు అండర్ 17 బాలుర విభాగం నుండి కబడ్డీ షాట్ పుట్ లో కె మధు ప్రతిభ కనబరిచారు. త్రోబాల్ టెన్నికాయిట్ లో సాయి చైతన్, టేన్నికయిట్లోలో పి.రైన ప్రతిభ కనబరిచారు. అండర్ 17 బాలికల విభాగం కబాడీ లో నిర్మల జి ధనలక్ష్మి రనింగ్ 1500 మీటర్స్ లో ఎం హేమ అండర్ 14 వాలీబాల్ విభాగంలో వైరేష్మ లాంగ్ జంప్ 100 600 మీటర్స్‌లో తేజస్విని ద్వితీయ స్థానం సంపాదించారు. ఎంపికైనా విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు వి వెంకట్రావు, పిడి. డి నర్సింగరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంతో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి

30లోగా పంట నమోదు చేయాలి

ప్రజాశక్తి- సబ్బవరం : ఈ నెల 30వ తేదీలోగా రైతుల పంటలను ఈ-క్రాప్‌లో నమోదు, ఈకెవైసి చేయాలని అనకాపల్లి జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు వ్యవసాయ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పంట నమోదు జరుగుతున్న తీరును పరిశీలించడానికి మండలంలోని భోదువలస, మల్లు నాయుడుపాలెం గ్రామాల్లో సోమవారం ఆయన సందర్శించి ఈ పంట నమోదుపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ పంట నమోదు చేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను రైతులకు పూర్తిస్థాయిలో వివరించాలని గ్రామ వ్యవసాయ సహాయకులను సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి పోతల సత్యనారాయణ, బోదువలస మాజీ సర్పంచ్ సంజీవరావు, అప్పలనాయుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు పి హేమలత, బి. రమాదేవి, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు పరిపాలన ఉత్తర్వులు మంజూరు

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లిలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు పరిపాలన ఉత్తర్వులు మంజూరైనట్లు ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి వెల్లడించారు. స్థానిక వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అనకాపల్లి మండలం సుందరయ్య పేట గ్రామంలో కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించగా, భవనాల ప్లానింగ్‌లు సిద్ధమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె విష్ణుమూర్తి పాల్గొన్నారు.

మినీ వాటర్ ట్యాంకులు మంజూరు

ప్రజాశక్తి-అనకాపల్లి : జివిఎంసి 84వ వార్డులో 40 లక్షలు రూపాయలుతో నాలుగు మినీ వాటర్ ట్యాంకులు మంజూరైనట్లు ఆ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి నీలబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి నీలబాబు మాట్లాడుతూ కొప్పాక బీసీ కోలనీ, సిరసపల్లి, కొత్తూరు నరసరావుపేట, పోర్టు కాలనీ తదితర ప్రాంతాల్లో ఒక్కొక్క ప్రాంతానికి 10 లక్షల రూపాయలు చొప్పున జీవీఎంసీ నిధులతో 40 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు.

ఘనంగా ఫార్మసిస్టు దినోత్సవం

ప్రజాశక్తి -అనకాపల్లి : అనకాపల్లి మండలం బిఆర్‌టి కాలనీలో సోమవారం ప్రపంచ ఫార్మసిస్ట్స్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్ట్స్ కాన్ఫడరేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర మాట్లాడుతూ రత్నాల ప్రకాశరావు పర్యవేక్షణలో మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో వంకాయల ఈశ్వరరావు, మల్ల నాయుడు, కాండ్రేగుల మల్లేశ్వరరావు, పోలవరపు త్రినాథ్, బొద్దపు ప్రసాద్, వేగి కృష్ణ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగంపై అవగాహన

ప్రజాశక్తి-దేవరాపల్లి : ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పడాల్ దాస్ అధ్యక్షతన సోమవారం భారత రాజ్యాంగపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై అవాగాహన కలిగి ఉండాలని, రాజ్యాంగ పీఠిక ప్రతి రోజూ చదవాలని సూచించారు. అనంతరం కొరుప్రోలు శ్రీను సొంత నిధులతో స్కూలుకు కుర్చీలను అందించారు. ఈ కార్య క్రమంలో ఐక్యవేదిక మండల కార్యదర్శి రండి వెంకటరావు, ఉప్పు అజయ్ కుమార్, సోషల్ మాస్టర్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

27న పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - కశింకోట : కశింకోట మండలం నరిశింగబిల్లి ప్రాథమిక సహకార బ్యాంకు సర్వసభ్య సమావేశం ఈ నెల 27న మధ్యాహ్నం 3 గంటలకు చైర్ పర్సన్ గండి నాయుడు బాబు అధ్యక్షుతన జరుగుతుందని సంఘం కార్యదర్శి నక్కా అచ్చుయ్య నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశంలో 2022-23 ఖర్చులు అమోదం, 2023-24 అంచనా బడ్జెట్, ఇతర విషయాలపై సమావేశం జరుగుతుందని రైతులు పాల్గొవాలని కోరారు.

అన్న సమారాధన చేస్తున్న దృశ్యం

భారీ అన్న సమారాధన

ప్రజాశక్తి -అనకాపల్లి : అనకాపల్లి బంగారు మర్చంట్, వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో పెరుగు బజారు వద్ద వినాయక నవరాత్రి మహోత్సవంలో భాగంగా సోమవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. పట్టణ సీఐ దాడి మోహన్‌రావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న సమారాధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కొణతాల రాజేంద్ర, బుద్ద శ్రీనివాసరావు, విల్లూరు శ్రీనివాసరావు, మళ్ల దివాకర్,తలారి లక్ష్మీప్రసాద్, బొడ్డేడ శ్రీనివాసరావు, పీలా మోహనరావు, కర్రి మల్లేశ్వరరావు, కోరిబిల్లి సత్యనారాయణ, లచ్చ బాబు, లింగేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు. చిన రామస్వామి కోవెలదగ్గర విల్లూరి అక్కయ్య గారి వీధిలో పెంటకోట చంద్రరావు ఆధ్వర్యంలో విల్లూరి పైడారావు చేతుల మీదుగా 3000 మందికి అల్పాహార పంపిణీ చేశారు.

టన్ను చెరుకు ధర రూ.4,500గా నిర్ణయించాలి

ప్రజాశక్తి బుచ్చయ్యపేట : చోడవరం షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు టన్ను ధర రూ.4500గా నిర్ణయించాలని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి వరహాల బాబు డిమాండ్ చేశారు. మండలంలోని వడ్డాదిలో రైతులతో మాట్లాడుతూ చోడవరం సుగర్ ఫ్యాక్టరీ గత సంవత్సరం చివర క్రషింగ్ పేమెంట్ నేటి కూడా చెల్లించకుండా ఫ్యాక్టరీ యాజమాన్యం మొండి వైఖరి అవలంభిండం దారుణమన్నారు. సుగర్ ఫ్యాక్టరీకి చెరుకు సరఫరా కేసే రైతులకు పేమెంట్లు చేయకపోవడంతో రైతులు అప్పులు పాలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో పేమెంట్లు ఇవ్వాలని, ఎరువులు ఉచితంగా రైతులకు అందించాలని డిమాండ్ చేశారు.

స్పందనకు 370 అర్జీలు

ప్రజాశక్తి- అనకాపల్లి : జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 370 అర్జీలు అందాయి. వాటిని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జెసి ఎం.జాహ్నవి, ఇతర అధికారులు స్వీకరించారు. స్పందనలో వచ్చే దరఖాస్తులు పునరావతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి స్మరణ రాజ్, డిఆర్ఓ బి.దయానిధి, డిఆర్ డిఏ పిడి లక్ష్మీపతి పాల్గొన్నారు.

పేద మహిళల స్వావలంబనే లక్ష్యం

ప్రజాశక్తి - యలమంచిలి : పేదరికంలో మగ్గుతున్న మహిళలు అభివృద్ధి చెంది తమ కాళ్ల మీద తాము నిలబడి, స్వావలంభన సాధించడమే మెప్మా లక్ష్యమని మెప్మా సిటీ మిషన్ మేనేజరు జి.పద్మావతి అన్నారు. సోమవారం ధర్మవరంలోని కార్యలయంలో జరిగిన క్లస్టర్ లెవెల్ మెప్మా సమీక్షకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఆర్థిక స్వావలంభన ద్వారానే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. మరొకరిపై ఆధారపడకుండా తమంత తాము బతకడానికి అవసరమైన వనరులు చేకూర్చుకోవడానికి అవసరమైన సాంకేతిక అందిపుచ్చుకోవాలని కోరారు. రుణాలు సక్రమంగా తీర్చే గ్రూపులకు బ్యాంకులు కూడా ఉదారంగా రుణాలు అందిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఆర్గనైజరు ఉమ, సిఎల్ఆర్‌లు కృష్ణవేణి, సత్య పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మునగపాక రూరల్ : మండలంలోని నాగవరం గ్రామానికి చెందిన పత్తి కోటేశ్వరరావు ఇటీవల డెంగ్యూ జ్వరంతో మరణించడంతో, తమతో చదువుకున్న 1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.50 వేలు ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. తమ చదువుకున్న మిత్రుడు దూరం కావడం బాధాకరమని మిత్రులు ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో బంగారు బాబు, వెలగా మురళి, వేగి వర్మ, బొడ్డేడ అప్పలనాయుడు, ఆడారి కాశి బాబు, బుద్ద నాగు, వేగి ప్రసాదు, ఎస్ కే రాము, కొళ్ల సీతారాం, ఆడారి రామారావు, మల్ల రాంబాబు, సింహాచలం, ఆడారి రాము పాల్గొన్నారు.

27న మండల పరిషత్తు సమావేశం

ప్రజాశక్తి- బుచ్చయ్య పేట : బుచ్చయ్య పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 27వ తేదీన బుధవారం జరగనుందని ఎంపీడీవో సువర్ణ రాజు సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

ఉక్కు రక్షణ యాత్రపై విస్తృత ప్రచారం

యువతకులతో మాట్లాడుతున్న దాకారపు శ్రీనివాసరావు

ప్రజాశక్తి - విలేకర్ల యంత్రాంగం

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిపిఎం చేపట్టిన ఉత్తరాంధ్ర జిల్లాలో చేపట్టిన బైక్ యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లాలో సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

కశింకోట : విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం సిపిఎం చేపట్టిన బైక్ యాత్రలో భాగస్వాములు కావాలని యువకులు, నిరుద్యోగులకు సిపిఎం నాయకులు సోమవారం కరపత్రాలు పంపిణీ చేసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు దాకారపు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ బుధవారం అనకాపల్లి విచ్చేయుచున్న సందర్భంగా అందరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.మూర్తి, చిన్న, వెంకట్రావు, అప్పారావు, జగ్గారావు, యువకులు పాల్గొన్నారు.

చోడవరం : ఈనెల 28న వి.మాడుగులలో జరుగు బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, కె.భవాని సోమవారం శంకరం పంచాయితీలో విస్తృత ప్రచారం చేశారు. యాత్ర ముగింపు సందర్భంగా కూర్మన్నపాలెం జంక్షన్‌లో వేలాది మందిలో జరిగే బహిరంగ సభకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవదాసు, కోటి, శీను బాబు, విజయశాంతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి : ఉత్తరాంధ్ర ఉక్కు రక్షణ బైక్‌యాత్ర ఈ 27న యలమంచిలి చేరుకుంటున్న తరుణంలో అందరూ మద్దతుగా పాల్గొని విజయవంతం చేయాలని సోమవారం సిపిఎం సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, గనిశెట్టి సత్యనారాయణ, శ్రీను తదితరులు ప్రచారం నిర్వహించారు. బస్టాండ్‌లోని ప్రయాణికులు, విద్యార్థులు, మహిళలకు కరపత్రాలు పంచారు. స్టీలు ప్లాంటును కాపాడుకోవడానికి అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

శంకరం గ్రామంలో నినాదాలు చేస్తున్న సిపిఎం కార్యకర్తలు

ఎస్.రాయవరం : స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జరుగుతున్న సిపిఎం బైక్ యాత్రలో భాగంగా ఈనెల 26న పాయకరావుపేటలో బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసి స్టీల్ ప్లాంట్‌ను సాధించుకుని, ఆంధ్రుల హక్కుగా నిల బెట్టారన్నారు.

యూరియా కొరత

అదును మించిపోతుండడంతో ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-చోడవరం

వరి పైరు ఎదిగే సమయంలో యూరియా కొరత రైతులను బాధిస్తోంది. పంటకు యూరియా వేసుకోవడానికి అదును మించితుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా కోసం దుకాణాలకు వెళితే అక్కడ లేకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఆధార్ అనుసంధానంతో దుకాణాల వద్ద, ప్రాథమిక సహకార సంఘాల్లోనూ ఎరువుల విక్రయాలు జరిగేవి. ఆయా ప్రాంతాల రైతుల డిమాండ్లను బట్టి వారు ఎరువులను రప్పించుకునేవారు. అలాగే రైతు భరోసా కేంద్రాల వద్ద కూడా ప్రభుత్వం ఎరువుల అమ్మకాలు చేపట్టింది. ఈ అమ్మకాలు చేపట్టేందుకు ఓ యాప్‌ను ప్రభుత్వం క్రియేట్ చేసింది. దీనిని రైతు భరోసా కేంద్రాలకు అనుసంధాన చేయడంలో అధికారులు అలసత్వం వహించడంతో యూరియా దిగుమతులు ఆయా కేంద్రాలకు రాకుండా పోయాయి. దీంతో కొంతమంది వ్యాపారులు రూ.270 ధర ఉన్న 45 కేజీలు యూరియా బస్తాను అదును చూసి రూ.350 నుండి రూ.400 వరకు విక్రయిస్తున్నారు. అయినా అందరికీ సరిపడా యూరియా లేని పరిస్థితి ఏర్పడింది. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులతో ఖరీఫ్ కొంత ఆలస్యంగానే సాగయింది. దీంతో రసాయనిక ఎరువులు వేస్తే తప్ప పంట వేగంగా సర్దుకునే పరిస్థితి ఉండదు. సకాలంలో ఎరువులు అందకపోతే పైరు దిగుమతులపై దాని ప్రభావం విపరీతంగా ఉంటుందని రైతులు వాపోతున్నారు. రైతు భరోసా కేంద్రాల వద్ద కాల్ చేపడతామని చెప్పిన ప్రభుత్వం రైతులకు సకాలంలో ఎరువులు అందుకోవాలని వారు కోరుతున్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న చైర్‌పర్సన్ రమాకుమారి

12వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పర్యటన

ప్రజాశక్తి - యలమంచిలి : యలమంచిలి మున్సిపాలిటీ 12వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మిలటరీ కాలనీ, కొత్తపేట, యాతపేట, శివాలయం వీధి, చాకలిపేట ప్రాంతాల్లో వార్డు ప్రజల్ని కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉందని, దోమల బెడద కూడా ఎక్కువగా ఉందని ప్రజలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. వార్డు పర్యటనలో కమిషనర్ కె.ఎ.కొండలరావుతో పాటు టిపిఒ శ్రీలక్ష్మి, కార్డు కౌన్సిలర్ శ్రీమతి పిల్ల కనకమణిత్రినాథ్ పాల్గొన్నారు.

నేక్ సంస్థ ద్వారా ఉచిత ఎలక్ట్రీషియన్ శిక్షణ

ప్రజాశక్తి- అనకాపల్లి : నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (నేక్) ద్వారా 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0' పథకం కింద ఎలక్ట్రీషియన్ కోర్స్‌లో ఉచిత శిక్షణ, ఉపాధి నిమిత్తం నేరుగా దరఖాస్తులు కోరుతున్నట్లు నేక్ సహాయ సంచాలకులు రవికుమార్ తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి పాసై 15 ఏళ్ల నుండి 45 ఏళ్ల వయసు కలవారై ఉండాలన్నారు. సుమారు 2 నెలలు శిక్షణా కాలం ఉంటుందని తెలిపారు. 60 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మాకవరపాలెం "నేక్" శిక్షణా కేంద్రంలో శిక్షణ, స్టేషనరీ ఉచితంగా అందజేయబడుతుందని పేర్కొన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత ప్రైవేటు సెక్టారులో ఉపాధి కల్పిస్తారని, ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని వివరించారు. ఆశక్తి గల అభ్యర్థులు 7780275922, 9394885164 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

మహిళలపై దాడులు అరికట్టాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు దాడులు అరికట్టాలని కోరుతూ ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యం, ఉపాధ్యక్షులు డిడి వరలక్ష్మి సోమవారం ఆర్డిఓ చిన్ని కృష్ణకు వినతిపత్రం అందజేశారు. దాడులకు గురైన మహిళలకు రక్షణ భద్రత పునరావాసం కల్పించాలని కోరారు. మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని, మహిళలకు ఉపాధి కల్పించాలని, పౌర సరఫరా సక్రమంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-సబ్బవరం : సబ్బవరం-2 సెక్షన్ పరిధిలోని 33/11కెవి, అంతకపల్లి సబ్ స్టేషన్-11కెవి గుల్లేపల్లి రూరల్ ఫీడర్ల మరమ్మతులు కారణంగా ఈ నెల 26న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఇ ఎస్.రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతకపల్లి సబ్ స్టేషన్, గుల్లేపల్లి రూరల్ ఫీడర్ పరిధిలోని మొగలిపురం, మల్లునాయుడుపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందన్నారు.

పిఎసిఎస్‌ల్లో ఐటి వసూలు నిలిపివేయాలి

ఉత్తమ రైతుకు ప్రోత్సాహక బహుమతి అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి అచ్యుతాపురం

సహకార సంఘాల్లో ఆర్థిక లావాదేవీలపై ఇన్‌కమ్ టాక్స్ వసూలు నిలిపివేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిమ్మరాజుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం సంఘం చైర్‌పర్సన్ కాండ్రేగుల అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ సహకార సంఘం ఏర్పడినప్పటి నుంచి సంఘ లావాదేవీలపై ఎటువంటి ట్యాక్స్ వసూలు చేసే సాంప్రదాయం లేదన్నారు. ఇటీవల కాలంలో బిజెపి ప్రభుత్వాలు సహకార సంఘాల లావాదేవీలు పై ఇన్కమ్ టాక్స్ వసూలు చేయడం అన్యాయమన్నారు. అక్రమంగా అన్యాయంగా సహకార సంఘాల్లో ఆర్థిక లావాదేవీలపై వసూలు చేస్తున్న ఇన్కమ్ టాక్స్, టీడీఎస్ వంటి వాటిని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు డీలర్లకు సరఫరా చేస్తున్నట్లుగా సహకార సంఘాలకు ఎరువులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. సంఘ సీఈవో ఐ.సూర్య మహేశ్వరరావు 2022-23 సంవత్సరాలు వార్షిక నివేదికను చదివి వినిపించారు. సంఘంలో 24 కోట్ల 40 లక్షల 8782 రూపాయలు డిపాజిట్లు సేకరించడం జరిగిందన్నారు. ఉభయ జిల్లాల్లో అత్యధిక డిపాజిట్లు కలిగిన సహకార సంఘంగా తిమ్మరాజుపేట పిఎసిఎస్ గుర్తింపు పొందిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సంఘంలో ఉత్తమ రైతులకు పిఎసిఎస్ చైర్మన్ కాండ్రేగుల అప్పారావు, సంఘ పూర్వపు అధ్యక్షులు ఎం సూర్యనారాయణ, సరగడము వరహ రాముడు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సమావేశంలో బీసెట్టి అమ్ము నాయుడు, బుద్ద నాగేశ్వరరావు, ఎస్ శివ బాబు నాయుడు, సంఘ సహాయ కార్యదర్శి రాపేటి విశ్వేశ్వరరావు, మారిశెట్టి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : రైతుల అవసరాలు తీర్చడంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పాత్ర అమోఘమని ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ అన్నారు. తుమ్మపాల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (అన్న పూర్ణబ్యాంక్) మహాజనసభ బ్యాంకు ఆవరణలో సోమవారం నిర్వహించారు. సంఘం సెక్రటరీ ఆడిట్ రిపోర్ట్, బడ్జెట్ సభ్యులకు చదివి వినిపించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సంఘ అధ్యక్షులు పిడి గాంధీ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఐదు లక్షలు 19 వేల రూపాయలు లాభం వచ్చిందని, త్వరలోనే సభ్యులకు లాభాలు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి గొర్లి సూరిబాబు, సంఘం డైరెక్టర్లు సకలా సంతోష్, బొడ్డు దేవుడు, తుమ్మపాల సర్పంచ్ తట్టా పెంటయ్య నాయుడు, జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ బీవీ సత్యవతి, తుమ్మపాల ఎంపీటీసీ సభ్యులు, 150 మంది సభ్యులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళన

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:సమస్యల పరిష్కారం రానికి సమగ్ర శిక్షా ఉద్యోగుల ఫెడరేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ అనకాపల్లి జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్దసోమవారం ఆందోళన చేపట్టారు. అనంతరం ఆర్డీఓ జయరాంకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్షా సొసైటీలో పని చేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను క్రమబద్దీకరణ చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సి ప్రకారం అన్ని శాఖల ఉద్యోగులకు జీతాలు పెంచిన విధంగానే సమగ్ర శిక్షా (విద్యాశాఖ) ఉద్యోగులకు అమలు చేయాలన్నారు. ఆరోగ్య కార్డులు, ఈపీఎఫ్, హెచ్ఆర్ఏ, డిఎ అమలు చేయాలన్నారు. గత మూడు నెలల జీతాలు బకాయిలు వెంటనే విడుదల చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలన్నారు. మరణించిన ఉద్యోగాల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్‌లు మంజూరు చేయాలని తెలిపారు. సమగ్ర శిక్షా సొసైటీలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలని, మరణించిన ఉద్యోగులకు ఎక్స్ గ్రేషియా 20 లక్షలకు పెంచాలని, ఎం టి ఎస్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు బొట్టా నాగరాజు, బహుజన ఐక్యవేదిక నాయకులు కొల్లు గంగాధరలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు పేరూరి శ్రీనివాసరావు, గొలుగొండ సిఆర్ఎంటి పెదపూడి నూకరాజు, అకౌంటెంట్ నాయుడు, ఫెడరేషన్ నర్సీపట్నం మండల ప్రెసిడెంట్ వరహాల నాయుడు, అధిక సంఖ్యలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

ప్రతిభ చాటిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి గొలుగొండ: మండలంలో గుండుపాల జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న బి. సత్య వెంకటలక్ష్మి రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించింది. ఇటీవల విజయవాడలో జరిగిన పోటీలలో ఆమె ఈ ఘనత సాధించింది. ఈ సందర్భంగా సోమవారం ఆమెను ప్రధాన ఉపాధ్యాయులు శ్రీరామ్మూర్తి, ఫిజికల్ డైరెక్టర్ విజయ్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు ప్రకాశరావు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

గొలుగొండ: స్థానిక బి.ఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలలో ఎంపికయ్యారుని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ, కబడ్డీ పోటీలలో అండర్ 19 విభాగంలో నందకిషోర్, త్రోబాల్‌లో వెంకట శివ, సిద్దూ, వెయిట్ లిఫ్టింగ్‌లో కుమారస్వామి జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అండర్ - 19 విభాగం నుండి రాగూర్, శ్యామ్ కుమార్ టెన్నికాయిటులో జిల్లాస్థాయికి ఎంపిక అయ్యారు. అండర్17 విభాగం నుండి పురుషోత్తర్, సంతోష్, నాగరాజులు వాలీబాల్ జిల్లాస్థాయికి ఎంపిక య్యారని ఆయన తెలిపారు. పోటీలకు ఎంపికయిన విద్యార్థులను సోమవారం ప్రిన్సిపాల్ రామకృష్ణ, పిడి శ్యామ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ కెవి రమణ అభినందించారు.

మాట్లాడుతున్న మాజీ వీసీ ముత్యాలనాయుడు

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - రావికమతం : గ్రామాలలో ఉన్న వాతావరణంతో మంచి నడవడిక అలవడుతుందని నన్నయ యూనివర్సిటీ విశ్రాంత వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాల నాయుడు అన్నారు. మండలంలో కవగుంట రామాలయంలో సర్పంచు దాసరి సూర్య కుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకున్ని సోమవారం ఆయన దర్శించుకున్నారు. 7వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి సూర్యకుమారి, జిల్లా ధర్మ ప్రచార జై శ్రీమన్నారాయణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ప్రగడ నాయుడు బాబు పాల్గొన్నారు.

భూ సమస్యలపై అర్జీల వెల్లువ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీఓ జయరాం ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ స్పందనకు భూ సమస్యలపై ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, స్పందనలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ కు సంబంధించి ఫిర్యాదులు కూడా అందాయి. రావణాపల్లి రిజర్వాయర్ నుంచి కేడీ పేట మార్గాన ఉన్న కాలువను కొంత మంది ఆక్రమించారని ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఫిర్యాదు దారులు తెలిపారు. నర్సీపట్నం మండలంలో జగనన్న కాలనీలకు సంబంధించి ఎంత మంది దగ్గర నుంచి భూమి తీసుకున్నారు. వాటి వివరాలు అందించాలని ఆర్‌టిఐ కింద గబ్బాడ సర్పంచ్ ఈర్లె రాజేశ్వరి స్పందనలో కోరారు. గబ్బాడ గ్రామంలో జగనన్న కాలనీకు సంబంధించి స్థలాలు లబ్దిదారులకు ఇవ్వగా ఓ రైతు స్థలం తనదే అంటూ అడ్డుపెడుతున్నాడని స్పందనలో ఫిర్యాదు చేశారు. స్పందన లో ఫిర్యాదులపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ జయరాం ఆదేశించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అన్నాజీరావు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న ఆర్డిఓ

సన్మానిస్తున్న గ్రామస్తులు

ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన కొరుప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యస్ సత్యన్నారాయణను గ్రామస్తులు ఘనంగా సన్మానిం చారు. సోమవారం కొరుప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల పూర్వ విద్యార్థి, లాయర్ యర్రా లక్ష్మన్న అధ్యక్షత ఈ కార్యక్రమం నిర్వహించారు.గ్రామ నాయకుడు చేకూరి శ్రీరామచంద్రరాజు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర చాలా ఉంటుందన్నారు. పాఠశాల, విద్యార్థుల పురోభివృద్ధికి సత్యన్నారాయణ మాష్టారు చేస్తున్న కృషిని ప్రభుత్వం గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందించడం అభినందనీయమన్నారు. మాజీ సర్పంచ్ పుట్టా సుధాకర్ మాట్లాడుతూ, స్థానికంగా ఉంటూ విద్యార్థుల పురోభివృద్ధికి సత్యన్నారాయణ మాష్టారు చేస్తున్న కృషికి తగిన ఫలితం లభించిందన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ కర్రి సూరివేణి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ జానకి రాధ, ఉపసర్పంచ్ గోపాలం, సత్తిబాబులు సత్కరించారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి -గొలుగొండ:మండలంలో ఏఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెషిన్ స్కూల్ హెల్త్ ఐకేర్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రధానో పాధ్యాయులు వానపల్లి నాగభూషణం ఆధ్వర్యంలో 450 మంది విద్యార్థులకు ప్రముఖ కంటి వైద్య నిపుణులు సిహెచ్ వంశీకృష్ణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు మణిత్యం, వరలక్ష్మి పాల్గొన్నారు.

నూకరాజు శర్మకు సన్మానం

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి వెంకట నగర్ కాలనీలో సామాజిక కార్యకర్త నవర నూకరాజు శర్మను నాయకులు, కాలనీ యువత ఘనంగా సన్మానించారు. సోమవారం గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భారీ అన్న సమారాధన నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తుల తరలివచ్చి అన్న సమారాధనలో పాల్గొన్నారు.ఈ మేరకు సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న వైవు మాస్టారు నూకరాజు శర్మ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



శర్మను సన్మానిస్తున్న గ్రామస్తులు

టిడిపి నేతల నిరసనలు

నక్కపల్లిలో కరపత్రాలు ఇస్తున్న టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని గొడిచెర్ల గ్రామంలో సోమవారం టిడిపి శ్రేణులు బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వైబోయిన రమణ, అల్లు అప్పారావు, వారా గాంధీ, కోడెలి రామకృష్ణ, కొంత సతీష్, మెల్లి నాగరాజు, కొల్లి అప్పలకొండ, కురందాస్ రమణ, బాబు రావు,బాబూరావు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం:మండల కేంద్రంలో బాబుతో నేను కార్యక్రమాన్ని గ్రామ టీడీపీ నాయకులు నిర్వహించారు. మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్దం ఆధ్వర్యంలో గ్రామ నాయకులు బాబుతో నేను కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ సీనియర్ నాయకులు కందుల వెంకటేశ్వరరావు, గుర్రం రామకృష్ణ, వమ్మువారం మాజీ ఎంపిటిసి బుజ్జి, కోన రామ్మోహన్‌రావు, మంచాల నానాజీ, లక్ష్మణరావు పాల్గొన్నారు.

ములగాడ: చంద్రబాబును అరెస్టును చేయడాన్ని ప్రతిఒక్కరూ ఖండించాలని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు, 58వ వార్డు కోరమండల్ గేట్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో నిరసనలో మాట్లాడుతూ, వైసిపి దుర్మార్గపు కక్షపూరిత చర్యల్లో భాగంగానే చంద్రబాబును జైలుకు పంపారన్న విషయాన్ని అందరూ గమనిస్తున్నారన్నారు. సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షుడు కోరాడ శ్రీను, ప్రధాన కార్యదర్శి పోతాబత్తుల శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరిలోవ : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో సోమవారం 'బాబుతో నేను' కరపత్రాలను పంపిణీ చేసారు. ఆరిలోవ తోటగరువు, బాలాజీనగర్ పరిసరప్రాంతాల్లో టిడిపి నేతలు ఇంటింటికి వెళ్లి అక్రమ అరెస్టుపై ప్రజలకు వివరించారు. టిడిపి నాయకులు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, పోలారావు, ఏడువాక సన్యాసిరావు, రాజారావు, తాతారావు, గణేష్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ (విశాఖ) : చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ, సోమవారం సాయంత్రం నగరంలో టిడిపి కార్యకర్తలు కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. టిడిపి కార్యాలయం నుంచి సెవెన్ హిల్స్ ఆసుపత్రి మీదుగా ఎల్ఐసి దరి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అప్పటికే భారీ ఎత్తున మోహరించి ఉన్న పోలీసులు టిడిపి నాయకులతో సహా అనేకమందిని అరెస్ట్ చేసి, పోలీస్ బ్యారెక్స్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, బండారు అప్పలనాయుడు, పాశర్ల ప్రసాద్, ఒలిశెట్టి తాతాజీ, ఎంవి.ప్రణవ్ గోపాల్, సర్వసిద్ధి అనంతలక్ష్మి, సుజాత తదితరులు ఉన్నారు.

అనకాపల్లి:అబద్ధాల పుట్ట, కళ్ళుండి చూడలేని కబోదిలా విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యవహరిస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు విమర్శించారు. స్థానిక రింగు రోడ్లో సోమవారం కళ్ళకు గంతలు, చేతులకు బేడీలు వేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ళ ముందు నిజాయితీగా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించిన 40 కేంద్రాలు సజీవంగా కనబడుతుండగా, బొత్స సత్యనారాయణకు కనబడక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. నాయకులు డాక్టర్ నారాయణరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, ధనాల విష్ణు చౌదరి పాల్గొన్నారు.

కశింకోట : టిడిపి అధినేత చంద్రబాబునాయుడు జైలు నుండి విడుదల కావాలని కోరుతూ కశింకోట మండలం పేరంటాలపాలెం గ్రామంలో శారదా నది ఒడ్డున శివాలయం వద్ద సోమవారం పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ టిడిపి నాయకులు గొంతిన శ్రీనివాసరావు, కాయలు మురళి, ఉగ్గిని రమణమూర్తి, బుదిరెడ్డి గంగయ్య, పాల్గొన్నారు.

'పాల వెల్లువ' కేంద్రాలను గుర్తించాలి

ప్రజాశక్తి -కోటవురట్ల:రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న జగనన్న పాల వెల్లువ కేంద్రాలను గుర్తించాలని ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు తెలిపారు. సచివాలయ సిబ్బందితో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో 28 గ్రామాలకు గాను 17 రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఈ కేంద్రాలను గుర్తించాలన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలు లేదా అద్దె భవనాలను పాల వెల్లువ కేంద్రాలకు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓపిఆర్‌డి సుబ్రహ్మణ్యం, మండల పశు వైద్యాధికారి పడాల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఓ

పూజలు చేస్తున్న అర్చకులు

ఘనంగా మృగవేట

ప్రజాశక్తి- నక్కపల్లి:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి మృగ వేట, గజవాహనంపై తిరువీధి సేవ అర్చక బృందం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవ మూర్తులను గజవాహనంపై అధిష్టించారు. లంక వారి మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసి మృగ వేటను నిర్వహించారు. అనంతరం గ్రామంలో గజ వాహనంపై తిరువీధి సేవ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అర్చక బృందం గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, పీసపాటి వెంకట శేషాచార్యులు, భాగవతం గోపాలచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎసిబికి పట్టుబడ్డ విఆర్‌ఒ

ప్రజాశక్తి -కోటవురట్ల :నాతవరం మండలం పికే గూడెం గ్రామ రెవెన్యూ అధికారి(విఆర్ఒ) చింతాడ సత్యనారాయణ రూ.2వేల లంచం తీసుకుంటూ సోమవారం ఏసీబీకి చిక్కారు. సన్యాసి నాయుడు ఫిర్యాదు మేరకు ఏసీబీ అడిషనల్ ఎస్ పి శ్రావణి, డీఎస్పీ రమ్యకు గ్రామ రెవెన్యూ అధికారి లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

విఆర్ఒ సత్యనారాయణ

ఎంపిడిఒగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి మండల ఈఓపిఆర్ డిగా విధులు నిర్వహించిన పి.వెంకట నారాయణకు ఎంపీ డీవోగా ఉద్యోగోన్నతి లభించింది. గత ఏడాది క్రితం పాయకరావుపేట నుండి ఆయన నక్కపల్లి మండలానికి ఈ ఓ పి ఆర్ డిగా బదిలీపై వచ్చారు .ఆయనకు ఎంపీడీవో గా పదోన్నతి లభించడంతో కాకినాడ జిల్లా ఉప్పాడ కొత్తపల్లి ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు.

వెంకటనారాయణ

కెజిబివికి వస్తువుల వితరణ

ప్రజాశక్తి-నక్కపల్లి:నక్కపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయానికి దాతలు గ్రైండర్, మిక్సీ బహూకరించినట్లు ప్రిన్సిపల్ సలీమా తెలిపారు. గ్రైండర్ లేకపోవడంతో విద్యార్థులకు టిఫిన్ తయారు చేసేందుకు పడుతున్న ఇబ్బందులను వైస్ ఎంపీపీ నానాజీ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన సమస్యను దాతలకు తెలిపారన్నారు. ఈ మేరకు దాతలు ఇందుకూరు సుధారాజు, రవిరాజు సోదరులు స్పందించి రూ.20 వేల విలువైన గ్రైండర్ ను సమకూర్చారని తెలిపారు. అడ్డరోడ్డు కు చెందిన ఎంబి షాపింగ్ మాల్ యాజమాన్యం నాగేశ్వరరావు మిక్సీ బహూకరి ంచారన్నారు. ఈ మేరకు సోమవారం వాటిని ప్రారంభించారు. దాతలను ఎంపీపీ రత్నం, వైస్ ఎంపీపీ వీసం నానాజీ ,ప్రిన్సిపల్ సలీమా, వైస్ ప్రిన్సిపల్ నాగలక్ష్మి అభినందనలు తెలియజేశారు.

జనసేన నేత గృహ నిర్బంధం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: జనసేన నాయకుడు ఊడి చక్రవర్తిని నర్సీపట్నం రూరల్ పోలీసులు ఆయన స్వగృహంలో గృహ నిర్బంధంలో ఉంచారు. జనసేన పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గృహ నిర్బంధంలో ఉంచారు.ఈ చక్రవర్తి మాట్లాడుతూ శాంతియుతంగా నిరసనలు తెలియజేయడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలియ జేస్తామంటే అనుమతి ఇవ్వకపోవడం శోచనీయమన్నారు.

బాలికలు, మహిళలపై హింస అరికట్టాలి

ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ ప్రియాంక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : బాలికలు, మహిళలపై హింస, వేధింపులు పెరిగాయని, వీటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ జి.ప్రియాంక ఆరోపించారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బాలికలు, మహిళలపై హింస అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఐద్వా ఆధ్వర్యాన కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ, విశాఖ జిల్లాలో మద్యం, మత్తు పదార్థాలు విచ్చలవిడి అమ్మకాలతో మహిళల పట్ల హింస నానాటికి పెరుగుతుందన్నారు. మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, మహిళల సమస్యల పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటుచేయాలని, మహిళా పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. అనంతరం గంగవరంలో కన్న తండ్రి కారణంగా గర్భవతి అయిన బాలికకు న్యాయం చేయాలని కోరుతూ ఐద్వా బృందం స్పందనలో కలెక్టర్‌ను కలవగా, ఇద్దరు అక్కచెల్లెలు విద్య బాధ్యత ప్రభుత్వం చూస్తుందని, ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు వేణు, భారతి, జి.వరలక్ష్మి, కె కుమారి, పుష్పాంజలి, కె.మణి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రియాంక

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఉపసంహరించుకునే వరకూ పోరాటం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేయకుండా, ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు ఈ పోరాటం కొనసాగుతుందని వైసిపి ట్రేడ్ యూనియన్ స్టీల్ విభాగం నాయకులు స్పష్టంచేశారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి 905వ రోజుకు చేరాయి. దీక్షల్లో యూనియన్ కార్యదర్శి క్రి దాలినాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.జనార్ధన్, ఎన్నేటి రమణ, కూటికొప్పల పుల్లారావు, బి.శశిభూషణ్ పాల్గొన్నారు.

ద్వారకానగర్‌లో ఫ్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్ శాఖ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్ శాఖ కొత్త కార్యాలయాన్ని సంస్థ ఎపి, తెలంగాణ రీజనల్ హెడ్ ఆచంట శ్రీనివాస్ సోమవారం ద్వారకానగర్ 5వ లైన్ సీతంపేట మెయిన్ రోడ్డులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కొత్త కార్యాలయం ద్వారా వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతంలో తమ సంస్థ వృద్ధిని కొనసాగించడానికి,లోకల్ మార్కెట్‌లో మరింత విస్తరణ కోసం ఇది ఎంతగానో ఉపయోగపడనుందని తెలిపారు. దేశంలో ఉన్న రిటైల్ పెట్టుబడిదారులను చేరుకోవడానికి కంపెనీ కట్టుబడి ఉందన్నారు. మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ వ్యాప్తిని మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. రెండున్నర దశాబ్దాలుగా ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్, ఫండ్ మేనేజ్‌మెంట్ స్పేస్‌లో రెండో అతిపెద్దదిగా ఉందన్నారు.

జగన్ పాలనలో మానవ హక్కుల ఉల్లంఘన

జాతీయ మానవహక్కుల కమిషన్‌కు బివి.రామ్ ఫిర్యాదు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో మానవ హక్కుల ఉల్లంఘనలు కొనసాగుతున్నాయని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు తెలుగుశక్తి అధ్యక్షుడు బివి.రామ్ ఫిర్యాదు చేశారు. సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో ఫిర్యాదును అందజేస్తూ రాష్ట్రంలో పరిస్థితులను వివరించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అను గుణంగా రాష్ట్రంలో సెక్షన్ 144, సెక్షన్ 30 అమలు చేస్తూ ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర సరిహద్దుల్లో భారీ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించడం ద్వారా దేశ సరిహద్దులు మాదిరిగా మార్పు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులలో వాస్తవాన్ని తెలుసుకునేందుకు ఎపిలోని అన్ని జిల్లాలలో మానవ హక్కుల కమిషన్ పర్యటించాలని కోరారు. చంద్రబాబును స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్ట్ చేయడం పట్ల ప్రపంచవ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతోందన్నారు.

'జగనన్నకు చెబుదాం'కు అర్జీలు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : మేయర్ గొలగాని హరివెంకట కుమారి జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ మేయర్ కార్యక్రమానికి 13 ఫిర్యాదులు, 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి 96 అర్జీలు వచ్చాయని మేయర్ తెలిపారు. వాటిని పరిశీలించి మూడు రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమానికి 269 విజ్ఞప్తులు అందాయి. నగర పోలీసు కమిషనరేట్‌లో నిర్వహించిన స్పందనకు 64 ఫిర్యాదులు అందినట్లు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ తెలిపారు.

సచ్చిదానందమూర్తి శతజయంతి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఆంధ్రవిశ్వకళాపరిషత్, ఫిలాసఫీ, రెలిజీయస్ స్టడీస్ ఆధ్వర్యాన పద్మవిభూషణ్ ఆచార్య కె.సచ్చిదానందమూర్తి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆచార్య సచ్చిదానందమూర్తి విగ్రహానికి రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు, ఆచార్యులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫిలాసఫీ, రెలిజీయస్ స్టడీస్ శాఖాధిపతి ఆచార్య వానపల్లి వెంకట్రావు అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఆచార్య పి.జార్జివిక్టర్, ఆచార్యులు ఎంవి.కృష్ణయ్య, కె రెమీరజని తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నుంచి దేశాన్ని రక్షించాలి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : బిజెపి ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి నుంచి దేశాన్ని రక్షించాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ.పాల్ పిలుపునిచ్చారు. ఆశీల్‌మెట్టలోని కెఎ.పాల్ ఫంక్షన్ హాల్లో సోమవారం ఆయన షష్టి పూర్తి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మణిపూర్ ఘటనలను నివారించాల్సిన బాధ్యతను ప్రధాని మోడీ విస్మరించారని విమర్శించారు. ప్రజా శాంతి పార్టీ అధికారంలోకి వచ్చాక ఉచిత విద్య, వైద్యం అందిస్తామన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి, బిజెపి జెండా మోస్తూ, ప్రజలను కూడా మోయమంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశాంతి పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుపై నిరసన

నినాదాలు చేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-నక్కపల్లి:ప్రమాదకరమైన బల్క్ డ్రగ్ పార్కును ఏర్పాటును అడ్డుకుంటామని అమలా పురం గ్రామస్తులు ముక్తకంఠంతో తెల్చి చెప్పారు. మండలంలోని అమలాపురంలో సోమవారం బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గ్రామస్తులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, కాకినాడ సెజ్‌లో ఆ ప్రాంత వాసులు బల్క్ డ్రగ్ పార్కును వ్యతిరేకిస్తే, నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తే కాలుష్య కోరల్లో చిక్కుకుంటుందని, తమ బతుకులు నాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చని పల్లెలపై విష ప్రయోగం చెయ్యొద్దన్నారు. కూలి, నాలి పనులు చేసుకుంటూ పల్లెల్లో జీవనం సాగిస్తున్నామని, రసాయన తుల్య పరిశ్రమలు ఏర్పాటు చేసి తమ జీవన విధానం పై దెబ్బ కొట్టొద్దన్నారు. రసాయన పరిశ్రమలు ఏర్పాటు చేస్తే మత్స్యకారులు, శెట్టిబలిజ కుటుంబాల జీవన విధానంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తీర ప్రాంతాల్లో రసాయన పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో మత్స్య సంపద నశించి మత్స్యకారులకు ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వెలిబుచ్చారు. తమ జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకుని బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుపై రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బలవంతంగా బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయాలని చూస్తే ప్రతిఘటిస్తామని గ్రామస్తులు ముక్తకంఠంతో స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

బల్క్ డ్రగ్ పార్క్‌పై కలెక్టర్‌కు వినతి

నక్కపల్లి:తీరంలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేసి తమ జీవితాలను నాశనం చేయొద్దని మత్స్యకార జేఏసీ నాయకులు కోరారు. అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ రవి సుభాష్ కు స్పందనలో ఫిర్యాదు చేసినట్టు మత్స్యకార జేఏసీ నాయకులు స్థానిక విలేకరులకు తెలియజేశారు. ఇప్పటికే తీర ప్రాంతాల్లో రసాయన పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో మత్స్యకార బతుకులు అగమ్య గోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. తీర ప్రాంతాల్లో రసాయన పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో ఇచ్చాపురం నుండి కాకినాడ వరకు తీరంలో ఉన్న గ్రామాలన్నీ ఖాళీ చేయవలసిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.మత్స్యకారులు ఉపాధిని కోల్పోయి వలసలు బాట పట్టారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రసాయన పరిశ్రమలన్నింటిని తీర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నాయని, సముద్రాన్ని డంపింగ్ యార్డ్ గా మార్చి, మత్స్యకారులను వృత్తికి దూరం చేస్తున్నారని మండిపడ్డారు.కాకినాడ ప్రాంతంలో బల్క్ డ్రగ్ పార్కును అక్కడ ప్రజానీకం వ్యతిరేకిస్తే నక్కపల్లి తీర ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు. వెంటనే ఉపసంహరించు కోవాలని, లేనిపక్షంలో మత్స్యకారులు ఐక్యంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. తీర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసి హెూటల్స్, రిసార్ట్స్, ఐటీ కంపెనీలు వంటి వాటిని నెలకొల్పి అభివృద్ధి చేయాలన్నారు. హెటిరో కంపెనీ కొత్త పైపులైన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ తామంతా సుమారుగా రెండేళ్ల నుండి శాంతియుతంగా ధర్నా చేస్తున్నామని తెలిపారు. కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన వారిలో ఏపీ మత్స్యకార జెఎసి రాష్ట్ర అధ్యక్షులు కంబాల ఆమ్మోరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిపిల్లి నూకరాజు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు అర్జిల్లి అప్పలరాజు, జిల్లా కార్యదర్శి చింతకాయల శ్రీనివాసరావు, పరవాడ మండల అధ్యక్షులు బొంది ముత్యాలు, జిల్లా ఉపాధ్యక్షులు గరికిన నూకరాజు తదితరులు పాల్గొన్నారు.